తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

బుధవారం 16 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8

Follow :




## శ్రీ సాయి వైన్స్‌లో నకిలీ మద్యం

# అమ్మకాలు..?



**○నాణ్యతపై మద్యం ప్రియుల అనుమానాలు..**

**○సమగ్ర తనిఖీలకు డిమాండ్**

**మర్రిగూడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** మర్రిగూడ మండల కేంద్రంలోని శ్రీ సాయి వైన్స్‌లో నకిలీ మద్యం విక్రయిస్తున్నారంటూ పలువురు మద్యం వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కొందరు కొనుగోలు చేసిన మద్యం బాటిళ్ల నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, మద్యం సేవించిన అనంతరం ఇబ్బందులు ఎదురయ్యాయని వారు పేర్కొంటున్నారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు శ్రీ సాయి వైన్స్‌లో బ్లెండర్స్ ప్రైడ్ క్వార్టర్ కొనుగోలు చేయగా, దాని రుచి, నాణ్యతపై అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాము కొనుగోలు చేసిన మద్యం నాణ్యత సరిగా లేదని పేర్కొంటూ బాటిల్‌ను వైన్స్ సమీపంలో పడేసి కొద్దిసేపు నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో శ్రీ సాయి వైన్స్‌లో విక్రయిస్తున్న మద్యం నాణ్యతపై మండలవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అయితే మద్యం నిజంగా నకిలీదా, నాణ్యత లోపించిందా లేదా వినియోగదారుల అనుమానాలేనా అన్నది అధికారిక పరీక్షల అనంతరం మాత్రమే తేలాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు శ్రీ సాయి వైన్స్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, మద్యం బాటిళ్ల సీల్, బ్యాచ్ నంబర్లు, లేబుల్స్, స్టాక్ రికార్డులు, సరఫరా వివరాలు తదితర అంశాలను పరిశీలించాలని వినియోగదారులు కోరుతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న బాటిళ్లను ప్రయోగశాలకు పంపి నాణ్యతను నిర్ధారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఆరోపణలపై వైన్స్ యజమాని వివరణ కోసం చరవాణిలో సంప్రదించగా ఫోన్‌కు స్పందించలేదని సమాచారం. నకిలీ మద్యం విక్రయాల ఆరోపణల్లో వాస్తవమెంత? అన్నది ఎక్సైజ్ అధికారుల తనిఖీలు, నాణ్యత పరీక్షలతోనే స్పష్టమయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# కాపర్ దొంగల ముఠా అరెస్ట్

**○178.5 కిలోల కాపర్ వైరు స్వాధీనం.. విలువ రూ.3.57 లక్షలు**

**○టేకులపల్లి పోలీసులను అభినందించిన డి.ఎస్.పి వెంకన్న బాబు**



**టేకులపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో రైతుల బోర్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారంలను రాత్రి సమయాలలో గుర్తు తెలియని దుండగులు ఇటీవల ట్రాన్స్ఫారంలను పగలగొట్టి అందులోని కాపర్ వైర్లను దొంగిలిస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దొంగలను టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై కే తిరుపతి, సిబ్బందితో కలిసి మంగళవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా

**వార్తా లోపలి పేజీలో**

## తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట (జనంసాక్షి):** రాష్ట్రంలోని గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.



**వార్తా లోపలి పేజీలో**

# గుడుంబా జోరు..

## అధికారుల మౌనం.. ప్రజల ఆగ్రహం!

**ఏజెన్సీ పల్లెల్లో యథేచ్ఛగా అమ్మకాలు, తయారీ.. పేద కుటుంబాలను ఛిద్రం చేస్తున్న మహమ్మారి**

**ఎక్సైజ్ శాఖతో పాటు ప్రజాప్రతినిధుల తీరుపై మహిళల మండిపాటు.. చర్యలు లేకుంటే ఆందోళన**




**అశ్వాపురం సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** మండలంలోని పలు ఏజెన్సీ గ్రామాల్లో గుడుంబా విక్రయాలు, నాటుసారా తయారీ యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా మల్లెమడుగు గ్రామంలో నివాస ప్రాంతాల మధ్యే ఎక్కడపడితే అక్కడ యదేచ్ఛగా గుడుంబా అందుబాటులో ఉంటోందని, దీంతో పేదలు, కూలీలు, యువత తీవ్రంగా ప్రభావితమవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మల్లెమడుగు గ్రామంలో గుడుంబా సేవనంతో ఒక ప్రైవేట్ ఉద్యోగి మృతి చెందిన ఘటనను ప్రజలు గుర్తుచేస్తున్నారు. ఈ ఘటన మరువకముందే గ్రామంలో పలువురు గుడుంబా కారణంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా తయారీలో హానికరమైన రసాయనాలు వినియోగిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

**కుటుంబాలను కుదేలుచేస్తున్న గుడుంబా:**

రోజువారీ కష్టార్జితాన్ని గుడుంబాకు ఖర్చు చేయడంతో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని మహిళలు చెబుతున్నారు. గుడుంబాకు బానిసైన కొందరు యువత చెడు అలవాట్లకు లోనై కుటుంబ కలహాలు, గొడవలు, మహిళలకు ఇబ్బందులు వంటి సామాజిక సమస్యలకు కారణమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇది సారాయి కాదు.. పేద కుటుంబాలను నాశనం చేస్తున్న విషం" అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫిర్యాదులు.. వార్తలు.. అయినా చర్యలు ఎక్కడ?**

గుడుంబా విక్రయాలపై పలుమార్లు ఫిర్యాదులు చేయడంతో పాటు పత్రికల్లో వార్తలు ప్రచురితమైనా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. అమ్మకాలు, తయారీపై కఠిన చర్యలు తీసుకోకపోవడంపై ఎక్సైజ్ శాఖ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఎక్సైజ్ శాఖ అంతా మామూలే గా అన్నట్లు వ్యవహరిస్తుందని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఒకవైపు గుడుంబా అమ్మకాలు, మరోవైపు తయారీ బహిరంగంగా జరుగుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఎందుకు మౌనం వహిస్తున్నారని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల భవిష్యత్తు దెబ్బతింటున్నా స్పందించకపోవడం బాధాకరమని మండిపడుతున్నారు.

**ఇకనైనా ఉక్కుపాదం మోపాలి:**

మల్లెమడుగుతో పాటు మండలంలోని గుడుంబా ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్సైజ్ అధికారులు నిరంతర తనిఖీలు, ఆకస్మిక దాడులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. గుడుంబా తయారీ కేంద్రాలు, అక్రమ విక్రయ స్థావరాలను గుర్తించి కేసులు నమోదు చేసి పూర్తిగా నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కూడా ఈ సమస్యపై స్పందించి గుడుంబా నిర్మూలనకు చర్యలు చేపట్టాలని మహిళలు కోరుతున్నారు. "ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి. లేదంటే మహిళలను సమీకరించి ఎక్సైజ్ కార్యాలయం ముట్టడించడంతో పాటు ఆందోళన చేపడతాం" అని మహిళలు హెచ్చరిస్తున్నారు.

# కాపర్ దొంగల ముఠా అరెస్ట్

**○178.5 కిలోల కాపర్ వైరు స్వాధీనం.. విలువ రూ.3.57 లక్షలు**

**○టేకులపల్లి పోలీసులను అభినందించిన డి.ఎస్.పి వెంకన్న బాబు**

కాపర్ వైర్ దొంగిలించిన దొంగలు వారి చేతికి చిక్కారు. వారిని అదుపులో తీసుకొని విచారించగా వారు చేసిన దొంగతనాలు అన్ని వెలగక్కారు. చా కచక్యంగా దొంగలను పట్టుకున్నందుకు మంగళవారం టేకులపల్లి సర్కిల్ కార్యాలయంలో ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తూ, సిఐ,ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు. మంగళవారం మధ్యాహ్నం సుమారు 13:20 సమయం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఉత్తర్వుల మేరకు ఇల్లందు డి.ఎస్.పి వెంకన్న బాబు ఆదేశాల ప్రకారం సీఐ, బి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఎస్సై, కే. తిరుపతి తన సిబ్బందితో టేకులపల్లిలోని సమ్మక్క, సారక్క గద్దెల వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా కొత్తగూడెం వైపు నుండి టేకులపల్లి వైపునకు వెళుతున్న ఒక ఆటో పోలీస్ వారిని చూసి వెనుకకు తిప్పుకొని పారిపో తుండగా పట్టుకొని విచారించగా ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు 1) పల్లపు వెంకటేష్, 2) రౌతు రమేష్, 3) వేముల సంతోష్ లు జల్సాలకు అలవా టుపడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గత కొంత కాలంగా ముగ్గురు కలిసి టేకులపల్లి మండలం లోని చుట్టూ పక్కల ప్రాంతాలై న ముత్యాలంపాడు, కోయగూడెం, శాంతి నగర్, సులానగర్, 9 మైల్ తండా, కొక్య తండా, బోడ్ ఏరియా లోని పెట్రం చేలక నందు వ్యవసాయ భూమిల లోని ట్రాన్స్ఫార్మర్ లను పగుల కొట్టి అందులోని కాపర్ వైరును, కొత్తగూడెం లోని సింగరేణి స్థలం నందు కాపర్ వైరు ను దొంగలించి నారని నేరం ఒప్పుకొన్నారు. వారు దొంగలించిన మొత్తం కాపర్ వైరు సుమారు 178.5 కేజీ లు (విలువ సుమారు 3,57,000/- రూపాయలు) ఉంటుందని తెలిపారు. ఇట్టి దొంగలించిన కాపర్ వైరు ను సంతోష్ ఆటో లో తరలించి పాల్వంచ లోని సాయిరాం స్క్రాఫ్ షాప్ లో, తెలకలపల్లి బాబు కి అమ్ముకున్నారని నేరం ఒప్పుకున్నారు. నిందితుల వద్ద నుండి ఒక ఆటో, నెంబర్:టిఎస్ 04 యు ఏ 9768 ను స్వాధీన పరుచుకున్నారు. కాపరు వైరు కొనుగోలు చేసిన పాల్వంచకు చెందిన తెలకలపల్లి బాబు, సాయిరాం పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో "శ్రీ రామ యూత్" 13వ ఏట యువకుల అడుగులు

◆ జాస్తిపల్లిలో కన్నులపండువగా వినాయక చవితి వేడుకలు ప్రారంభం

◆ 13 ఏళ్లుగా ఆధ్యాత్మిక సేవలో గ్రామ యూత్ సభ్యుల ముందంజ

**కామేపల్లి,సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ విరాజిల్లుతోంది. గ్రామంలోని రామాలయం సెంటర్లో గత 13 ఏళ్లుగా యువకులు స్థాపించిన దగ్గర నుండి ఇప్పటివరకు "శ్రీ రామ యూత్ అసోసియేషన్" ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా, కన్నులపండువగా గ్రామంలో నిర్వహిస్తున్నారు. యూత్ సభ్యులు కలిసిమెలిసి నియమనిష్టలతో ఈ తొమ్మిది రోజులు మహా నవ క్రతువును చేపడుతుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వినాయక

మండపాల వేదిక నిర్మాణం దగ్గర నుంచి విగ్రహ నిమజ్జనం వరకు ప్రతి ఘట్టాన్ని అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. రోజూ స్వామివారికి ధూప,దీప, నైవేద్యాలు సమర్పిస్తూ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భక్తుల కోసం నిరంతరం మహా అన్నదానం,ప్రసాద పంపిణీ కార్యక్రమాలు చేపడుతూ గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. గత 12 ఏళ్లుగా గ్రామ ప్రజలకు విజయవంతంగా సేవలు అందిస్తూ, ఇప్పుడు 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సంతోషకర సందర్భంలో శ్రీ రామ యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి,వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి రంగ రంగ వైభవంగా జరుపుకోవాలని ఎటువంటి ప్రవచనీయ జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమావేశంలో కమిటీ సభ్యులు తీర్మానించుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

## అధికారులకు ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సూచన




**భద్రాచలం సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**

గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సూచించారు. భద్రాచలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్పంచులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణతో కలిసి గ్రామపంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పెండింగ్ పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు మెరుగైన పాలనతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయడంతో పాటు ప్రజల నుంచి వచ్చే సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో భద్రాచలం తహసీల్దార్ రవి, స్పెషల్ ఆఫీసర్ బి.అప్పారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి చెరుకుమిల్లి శ్రీనివాసరావు, మండల ఎంఈఓ బెక్కంటి శ్రీనివాస్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో వాసంతి

**టేకులపల్లి, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని టేకులపల్లి, వెంకటియా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారిణి వాసంతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టేకులపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కే. వెంకయ్య యొక్క బోధనను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి తదుపరి సందర్శన లోపు అన్ని రికార్డులను సరి చేసుకోవాలని పాఠశాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల వెంకటయ్య తండ ను సందర్శించారు. పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకట్రావు బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలిస్తూ తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ టి .మాధవరావు, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ సభ్యులు అల్లూరి రెడ్డి, టేకులపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు(ఈంఅ) ఎం. మోహన్ రావు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పాయం కృషి అభినందనీయం

**○సారపాక ప్రధాన రహదారికి నిధుల కేటాయింపుపై హర్షం**



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 15 (జనంసాక్షి)**

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బూర్గంపహాడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఘనంగా సన్మానించారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ.. 'మన ఊరు?మన నిధులు' కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి నిధుల వినియోగానికి వెసులుబాటు కల్పించే చర్యల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసిన కృషి అభినందనీయమన్నారు. సారపాక మెయిన్ సెంటర్ నుంచి సత్యనారాయణ స్వామి ఆలయం వరకు ప్రధాన రహదారి అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు, గ్రామపంచాయతీ నిధులతో స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కల్పించిన వెసులుబాటుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామపంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మందా నాగరాజు, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు ప్రతిరూపం మాజీ మంత్రి ఆర్డీఆర్



**సూర్యాపేట (జనంసాక్షి):** దివంగత నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఫ్లైఓవర్ వద్ద కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోరిశెట్టి లక్షాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ హాజరై మాట్లాడారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన ప్రజానాయకుడని కొనియాడారు. పేదలు,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆర్డీఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. దామన్న జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయన చూపిన మానవతా మార్గాన్ని, ప్రజాసేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

# కృష్ణసాగర్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 15 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ తాటి వాణి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# సింగరేణిలో ఘనంగా 59వ ఇంజనీర్స్ డే వేడుకలు

## భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు అమూల్యం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్15 (జనం సాక్షి):** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియాలో భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి మరియు 59వ ఇంజనీర్స్ డే వేడుకలను మంగళ వారం అత్యంత ఘనంగా నిర్వహించారు. హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చౌక్ వద్ద సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ శ్రీ ఎం. తిరుమల రావు ముఖ్య అతిథులుగా హాజరై, విశ్వేశ్వరయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఇంజనీర్ల సేవలే దేశాభివృద్ధికి మూలాధారం**

కార్యక్రమంలో డైరెక్టర్లు మాట్లాడుతూ, నిరాడంబర జీవితాన్ని గడుపుతూ ప్రపంచ స్థాయి ఇంజనీర్గా ఎదిగిన విశ్వేశ్వరయ్య భారతదేశానికే గర్వకారణమని కొనియాడారు. నేటి ఆధునిక ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు ఆయన ఆలోచనలే పునాదులని పేర్కొన్నారు. ప్రస్తుత యువ ఇంజనీర్లు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



**స్మార్ట్ ఇంజనీరింగ్తోనే స్థిరమైన భవిష్యత్తు**

ఈ సంవత్సరం ఇంజనీర్స్ డేను "ఆవిష్కరణ మరియు డిజిటలైజేషన్ ద్వారా స్థిరమైన భవిష్యత్తు కోసం స్మార్ట్ ఇంజనీరింగ్" అనే అంశంతో నిర్వహించుకుంటున్నామని వారు తెలిపారు. ఇంజనీర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ, నాణ్యమైన మరియు విలువలతో కూడిన ప్రాజెక్టులను నిర్మించి భావి తరాలకు అందించాలని సూచించారు. ఇంచార్జ్ జీఎం (సివిల్) ఆర్. సతీష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జీఎంలు ఏ. మనోహర్, జి. దేవేందర్, సిహెచ్. శ్రీనివాస్, ఎం. రామనాధం, కె. శ్రీనివాసులుతో పాటు కార్మిక సంఘాల నాయకులు ఎస్వి. రమణ మూర్తి , ఎస్. పితాంబర రావు , కేశవ రావు , పలువురు అధికారులు, ఇంజనీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# గల్లి గల్లి లో కొలువుదీరిన గణపయ్య..

## భక్తుల పూజలు అందుకుంటున్న ఏకదంతుడు

**కనగల్లు, సెప్టెంబర్ 15(జనంసాక్షి)**

వినాయక చవితి ని పురస్కరించుకొని గల్లి గల్లి ల బొజ్జ గణపయ్య అశేష భక్తుల పూజల నడుమ కొలువుదీరాడు. వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుల మతాలకతీతంగా గల్లి గల్లిలు గణపయ్యకు ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి రంగురంగు కాగితాలు అలంకరించి పచ్చనితోరణాలతో కట్టిఏకదంతుడికి ఇష్టమైన పళ్ళు పూలు నైవేద్యాలను సమర్పించి అర్చకు లు మంత్రోచనా లుచదువగ భక్తులు కుటుంబ సమేతంగా పూజలు చేసి మొ క్కులను తీర్చుకున్నారు. మొదటిరోజు పూజా కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# ఎల్లంకి శ్రీనివాస్ ఆశయాలు కొనసాగిద్దాం

**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్15(జనంసాక్షి ):**



సంస్థాన్ నారాయణపురం మండలం లోని అల్లం దేవి చెరువు గ్రామంలోమాజీ ఎంపీపీ కామ్రేడ్ ఎల్లంకి శ్రీనివాస్ 11 వ వర్ధంతిని ఆయన స్తూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ ఎల్లంకి శ్రీనివాస్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తి దాయకమని, ఆయన ఆశయాలు కొనసాగించి ముందుకు తీసుకు వెళ్లడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సర్వేల్, మల్లారెడ్డిగూడెం, గుజ్జ, రాజన్న బావి, గొల్లగూడెం , లింగం వారి గూడెం గ్రామాలలో రైతుల ,కూలీలతో గీత కార్మికులు తో మమేకమైన సుపరిచితుడు శ్రీనివాస్ అని గుర్తు చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించే భావం కలిగిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, గీత పనివారల సంఘం నాయకుడు పందుల యాదగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, సర్పంచ్ ముత్యాల అంజయ్య, నాయకులు లాలునాయక్, పల్లె గోపాల్ రెడ్డి, ఇద్దయ్య, భీమనపల్లి గాలయ్య, పల్లె రాములు, గుండు నరసింహ, ప్రజాసంఘాల నాయకులు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓల్డ్ సిటీలో వైభవంగా కొలువుదీరిన గణనాథుడు

**ఆత్మకూర్ (ఎం)సెప్టెంబర్ (15) జనంసాక్షి :**



మండల కేంద్రంలోని ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడిని ఘనంగా ప్రతిష్ఠించారు. రంగురంగుల పుష్పాలు, విద్యుద్దీపాలు, ప్రత్యేక అలంకరణలతో వినాయకుడిని సుందరంగా ముస్తాబు చేశారు. గణనాథుడి వెనుక భాగంలో అమ్మ వారి విగ్రహంతో ఏర్పాటు చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.



# కొలువుదీరిన గణనాథులు

**జనం సాక్షి సెప్టెంబర్ 15)ఆత్మకూర్ (ఎం)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలం లో ని పలు గ్రామాల్లో గణనాథులు కొలువుదీరారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల భక్తుల కోసం అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గణనాథుల ప్రతిష్ఠాపనతో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గణేశ్ నవరాత్రులను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# నిరుద్యోగులు మెగా జాబ్ మేళాకు తరలి రావాలి

**కోదాడ, సెప్టెంబర్ 15(జనంసాక్షి)**



కోదాడలో సెప్టెంబర్ 19న జరిగే మెగా జాబ్మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కోదాడ యూత్ కాంగ్రెస్ నాయకులు విప్పల వెంకటరామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెళాకు దేశంలోపేరొందిన 250 ఫార్మా, ఐటీ, బ్యాంకింగ్ సెక్టార్ కు చెందిన కంపెనీలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.ఈ జాబ్ మేళాకు ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బి.టెక్, పీజీ పూర్తి చేసిన విద్యార్థులు ముందుగా తమ పేరును రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని సూచించారు.

# గంజాయి, సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి

## రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్స్పాట్ల గుర్తింపు.. నేర సమిక్షలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి )**

గంజాయి వినియోగించే అవకాశం ఉన్న నిర్మానుష ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాలు, పాడుబడిన భవనాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమిక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నిర్మానుష ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి వినియోగం, విక్రయాలు, సరఫరాకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి సరఫరా చేస్తున్న ప్రధాన వ్యక్తులను గుర్తించి, వారి నెట్వర్క్ను ఛేదించడంతో పాటు వినియోగదారులను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు నిరంతర నిఘా, తనిఖీలు, అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.సైబర్ నేరాల నియంత్రణకు సమర్థవంతమైన వ్యూహంతో ముందుకు వెళ్లాలని,సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి, నేరాల వెనుక ఉన్న మొత్తం నెట్వర్క్ను ఛేదించేలా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బ్యాంకులు?ఆర్థిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ మోసపోయిన నగదును వీలైనంత త్వరగా ఫ్రీజ్ చేయించి బాధితులకు తిరిగి అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, ఓటీపీ మోసాలు, ఫేక్ లింకులు, సోషల్ మీడియా మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్రూట్ డ్రైవింగ్, హెల్మెట్ మరియు సీట్బెల్ట్ వినియోగించక పోవడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రధాన రహదారులు, జంక్షన్లు, ప్రమాదకర మలుపుల వద్ద నిరంతర నిఘా, వాహన తనిఖీలు చేపట్టాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టు కేసులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.దర్యాప్తు పూర్తయిన కేసుల్లో పెండింగ్లో ఉన్న ఛార్జ్షీట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేసి కోర్టుల్లో దాఖలు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా ప్రతి కేసును నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని, పెండింగ్ కేసులను అధికారులు స్వయంగా సమీక్షిస్తూ దర్యాప్తు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు, బలమైన ఆధారాల సేకరణ, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ రమణమూర్తి, సాంబరాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి,రాజద్రోహం కేసు నమోదు చేయాలి

- ○హమారా ప్రసాద్ ను రాష్ట్ర బహిష్కరణ చేయాలి
- ○కండ్లకు గంతలు కట్టుకొని,ప్లకార్డులతో జేబీపీ నిరసన
- ○జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



భద్రాద్రికొత్తగూడెం, సెప్టెంబర్15 (జనంసాక్షి) : భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,అంబేద్కర్ గారి పై ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కల్పిత నాయకుడు అని పుస్తకం రాస్తున్న హమారా ప్రసాద్ ను తక్షణమే అరెస్ట్ చేసి,రాజద్రోహం కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ గత కొంత కాలంగా అంబేద్కర్ గారి పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్,బీజేపీ మతోన్మాదులు వెనుక ఉండి హమారా ప్రసాద్ తో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.ఈ నెల 18వ తేదీన విడుదల చేస్తాను అని ప్రకటించిన కల్పిత నాయకుడు పుస్తకాన్ని ఆవిష్కరించకుండా చూడాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో,అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పదవులలో ఉన్న,తెలంగాణ అసెంబ్లీకి సంబంధించిన ఒక్క ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గానీ ఈ అంశంపై మాట్లా డకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది, కాబట్టే ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారని మీ నాయకుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం హమారా ప్రసాద్ అంబేద్కర్‌ను విమర్శిస్తుంటే చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కాబట్టి రాజ్యాంగాన్ని గౌరవించవలసిన పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి ఈనెల18వ తేదీన పుస్తక ఆవిష్కరణను నిలువరించాలని,లేదంటే తర్వాత జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి,రాజ ద్రోహం కేసు నమోదు చేసి,రాష్ట్ర బహిష్కరణ చేసి రాష్ట్రంలో శాంతి,భద్రతలను కాపాడా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, మున్నా,కిరణ్,శంకర్త దితరులు పాల్గొన్నారు.

# హామీల అమలే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

- ○వెయ్యి రోజుల పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట: ఎమ్మెల్యే బీఎల్ఆర్
- ○ప్రతి వినాయక మండపానికి 5116/- సాయం



జనంసాక్షి,మిర్యాలగూడ: ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు . మిర్యాల గూడలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. గత పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై వాస్తవాలను త్వరలో ప్రజల ముందుంచుతామని పేర్కొన్నారు.

**మండగణేష్‌పాలకు రూ.5,016 సాయం**

వినాయక చవితి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి గణేష్ మండపానికి 'బీఎల్ఆర్ బ్రదర్స్' ఆధ్వర్యంలో రూ.5,016 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో పెండింగ్ అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని బీఎల్ఆర్ తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయండి-నిరుద్యోగులకు న్యాయం చేయండి

- ○ఖాళీల భర్తీకి వెంటనే కార్యాచరణ : జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి
- ○నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి: సామాజిక కార్యకర్త బర్ల మధు



అశ్వాపురం సెప్టెంబర్ 15 (జనంసాక్షి): రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని సామాజిక కార్యకర్త, నిరుద్యోగి బర్ల మధు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఇకనైనా నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో నిరుద్యోగులు కీలకంగా మద్దతు ఇచ్చారని పేర్కొన్న మధు.. వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఖాళీ పోస్టులను గుర్తించి శాఖల వారీగా నోటిఫికేషన్లు విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే నిరుద్యోగుల్లో అసంతృప్తి పెరిగి ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. వయోపరిమితి పెరుగుతుండటం, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అయ్యే ఖర్చులు, దీర్ఘకాలంగా కొనసాగుతున్న నిరీక్షణతో నిరుద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగం వచ్చే వరకు వివాహం వంటి వ్యక్తిగత నిర్ణయాలను వాయిదా వేసుకుంటున్న యువత కూడా ఉన్నారని పేర్కొన్నారు.నిరుద్యోగుల పరిస్థితిని ప్రభుత్వం సానుకూలంగా అర్థం చేసుకుని తక్షణమే నియామక ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని బర్ల మధు కోరారు. ఖాళీ పోస్టుల భర్తీ ద్వారా నిరుద్యోగుల పట్ల తమ నిబద్ధతను కాంగ్రెస్ ప్రభుత్వం చాటుకోవాలని, తద్వారా యువతలో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించు కోవచ్చని అన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## రూరల్ తహసీల్దార్ వినయేందర్‌రెడ్డి



ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి): ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయేందర్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు నిరంతరం నిఘా ఉంచుతున్నామని తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో సర్వే నంబర్ 142లోని సుమారు మూడు ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని మంగళవారం తహసీల్దార్ పరిశీలించారు. విలువైన భూమి కావడంతో ఆక్రమణలకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు.ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్పష్టం చేశారు. భూముల హద్దులను స్పష్టంగా గుర్తించేందుకు సర్వే నిర్వహించాలని, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జీపీఓ కోటేశ్వరరావుకు సూచించారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించడంతో పాటు భవిష్యత్తులో వివాదాలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

### కామేపల్లి శివాలయం పునర్నిర్మాణ పనులు పరిశీలించిన చంద్రకాళి మాతాజీ



కామేపల్లి,సెప్టెంబర్ 15(జనంసాక్షి): మండల కేంద్రమైన కామేపల్లి లో సుమారు నాలుగు కోట్లతో పునర్నిర్మాణం పనులు చేస్తున్న శివాలయాన్ని మంగళవారం చంద్రకాళి వన ఆశ్రమ పీఠాధిపతి యోగిని చంద్రకాళి మాతాజీ పరిశీలించారు.పూర్తిగా శిల్పాలతో నిర్మిస్తున్న కట్టడాన్ని చూసి అభినందించారు. గ్రామంలో కోట్లాది రూపాయల ఖర్చుతో గురు హరిహర మహా క్షేత్రం నిర్మించుకోవడం గ్రామస్తుల పుణ్యప్రదామని అభివర్ణించారు. లోక కళ్యాణం కోసం ప్రతి నెల జరిగే చండీయాగం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరుపుకోవడం విశేషమని ఆలయ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసుకునేందుకు దాతలు ముందు రావాలని విజ్ఞప్తి చేశారు.తొలుత మాతాజీని పూర్ణ కుంభంతో భక్త మండల అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ ఆలయ అర్చకులు సాయి రామకృష్ణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శివాజీ, నాగభూషణరావు, బండి శ్రీనివాస్, కేశగాని నాగయ్య,మనోజ్ కుమార్,రవి,రఘు కుమార్, నరసింహ,పూజల శివకృష్ణ,కోటగిరి రాము.తదితరులు పాల్గొన్నారు.

# జాస్తిపల్లి గ్రామంలో విజయవంతంగా పచ్చదనం

## ఇంటింటా ఉచిత మొక్కల పంపిణీ: గ్రామ సర్పంచ్ ధారావత్ నాగమణి ఉప సర్పంచ్ దేవేండ్ల శైలజ

కామేపల్లి,సెప్టెంబర్ 15(జనంసాక్షి): పర్యావరణ పరిరక్షణకు సమతుల్యతను కాపాడటమే లక్ష్యంగా కామేపల్లి మండల పరిధిలోని జాస్తి పల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం 'ఇంటింటా మొక్కల పంపిణీ'కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. గ్రామ సర్పంచ్ ధరావత్ నాగమణి, ఉపసర్పంచ్ దేవేండ్ల శైలజ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ పలు రకాల పచ్చని మొక్కలను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్ద ముల్లెంపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించినప్పుడే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని పర్యావరణం అందుతాయని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకల అశోక్, దేవేండ్ల రామకృష్ణ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు ఉత్సాహంగా తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలి : షేక్ బాజీ బాబా

**ఖమ్మం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
ఖమ్మం పట్టణంలోని హార్వెస్ట్ జూనియర్ కళాశాలలో గణేష్‌మాలలు ధరించి విద్యార్థులు కళాశాలకు రావడంతో కళాశాల యాజమాన్యం అభ్యంతరం తెలియజేయడంతో, బిజెపి నేతలు తమ రాజకీయ స్వలాభం కోసం, మాట్లాడుతూ, ముస్లింలు,ముస్లింల పిల్లలు బుర్కాలు (హిజాబ్) ధరించి కళాశాలకు వస్తుంటే ఏ విధంగా అనుమతి ఇస్తారు, అంటూ సంబంధం లేని విషయంలో కూడా ముస్లింల సంప్రదాయాన్ని అవహేళన చేసే విధంగా జోక్యం చేసుకుంటూ, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ప్రవర్తించారని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆరోపించారు. విజ్ఞత కలిగిన వ్యక్తి అయితే గతాన్ని, చరిత్రను పరిశీలించుకుని బుర్కా సంప్రదాయం ఎప్పటి నుండి ప్రారంభమైందో ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. కొన్ని వందల సంవత్సరాల నుండే ఇస్లాం సంప్రదాయబద్ధంగా బుర్కా సంప్రదాయం కొనసాగుతుందని, ఇప్పుడు కొత్తగా బుర్కా సంప్రదాయం (హిజాబ్) సంప్రదాయం రాలేదని, అన్నారు. చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని,బిజెపి నేతలు సంబంధం లేని విషయాలలో కూడా ముస్లింలను లాగుతూ, ముస్లింలపై ముస్లిం సమాజంపై విషాన్ని చిమ్ముతున్నాయని విమర్శించారు. గల్లా సత్యనారాయణ చౌదరి హార్వెస్ట్ స్కూల్ వద్ద ముస్లింలపై మాట్లాడిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి విషయంలో ముస్లింలను లాగుతూ, బిజెపి నేతలు పబ్బం గడుపుతున్నారని, ఇలాంటి పరిణామాలు సామరస్యంగా స్నేహబంధంగా ఉన్న ఖమ్మం జిల్లాకు మంచిది కాదని అన్నారు. స్నేహభావంతో హిందూ ముస్లిం సోదరులు ఐక్యంతో ముందుకు సాగుతున్న ఖమ్మం జిల్లాలో ఇలాంటి వ్యాఖ్యలు దురదృష్టకరమని




అన్నారు. తక్షణమే ముస్లిం సమాజానికి బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలని, డిమాండ్ చేశారు.



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ వద్ద మాజీ మంత్రి ఆర్డీఆర్ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న

# కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజినీర్స్ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్15 (జనం సాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని కేఎల్ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో మంగళవారం రోజున ఇంజినీర్స్ డే సందర్భంగా 'గ్రాడ్యుయేషన్ డే?2026' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. 2026 బ్యాచ్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ బి. రోహిత్ రాజు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు తమ విద్యా నైపుణ్యాలను సమాజ అభివృద్ధికి ఉపయోగిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్‌పర్సన్ శ్రీమతి కె. నాగమణి, కార్యదర్శి శ్రీ కె. సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ టి. అనిల్ కుమార్, మురళి ప్రసాద్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని పట్టభద్రులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**యూరియా యాప్‌ను తొలగించి.. ప్రభుత్వమే ఎరువులు, మందులు సరఫరా చేయాలి**

**ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం సుదర్శన్..**




**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 15:(జనంసాక్షి)**
వర్షాభావంతో సాగు పరిస్థితులు దయనీయంగా మారినందున ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం సుదర్శన్ డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందికరంగా ఉన్న యూరియా యాప్‌ను తొలగించి, ప్రభుత్వమే ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయాలని కోరారు. ఈ నెల 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభ, 29, 30 తేదీల్లో నిర్వహించే ఏఐకేఎంఎస్ జాతీయ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలంలోని కాశీరాజుగూడెం, మంగళగూడెం, ఎం.వెంకటాయపాలెం గ్రామాల్లో కరపత్రాలు, గోడపత్రికలతో ప్రచారం నిర్వహించారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర, స్వామినాథన్ సిఫారసుల అమలు, కనీస వేతన చట్టం అమలు తదితర డిమాండ్లపై మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని సుదర్శన్ తెలిపారు. బహిరంగ సభకు రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థులు, మేధావులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీర్ల లింగయ్య పుచ్చకాయల రాంబాబు విర్లా గోవర్ధన్ కేత బోయిన లాలయ్య రవి మహంకాళి చిన్న ఉప్పలయ్య అలివేలు రాయల స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఫోన్లు కొంటే.. సాఫ్ట్‌వేర్ మార్చినా కఠిన చర్యలు

## డీఎస్పీ అరుణ్‌కుమార్



**భద్రాచలం సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
దొంగిలించిన సెల్‌ఫోన్లను కొనుగోలు చేయడం, సరైన పత్రాలు లేకుండా వాటిని అన్‌లాక్ చేయడం, సాఫ్ట్‌వేర్ మార్చడం వంటి అక్రమాలకు పాల్పడే మొబైల్ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ హెచ్చరించారు. డివిజన్ పరిధిలో ఇటీవల వరుసగా సెల్‌ఫోన్లు చోరీలకు గురవుతున్న నేపథ్యంలో మంగళవారం భద్రాచలం పట్టణంలోని మొబైల్ హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులతో డీఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిల్, గుర్తింపు పత్రాలు వంటి ఆధారాలు లేకుండా మొబైల్ ఫోన్లు రిపేర్, అన్‌లాక్ కోసం తీసుకొచ్చే వ్యక్తుల వివరాలను పరిశీలించాలని సూచించారు. అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అధిక లాభాల కోసం దొంగ ఫోన్ల సాఫ్ట్‌వేర్ మార్చడం, ఐఎంఈఐ నంబర్లను మార్చడం వంటి చర్యలకు పాల్పడితే అది దొంగతనాలను ప్రోత్సహించినట్లేనని డీఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలకు సహకరించే వ్యాపారులను కూడా నేరంలో భాగస్వాములుగా పరిగణించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొబైల్ వ్యాపారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, అనుమానాస్పద ఫోన్ల సమాచారాన్ని పోలీసులకు అందించి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని డీఎస్పీ అరుణ్‌కుమార్ కోరారు.

# గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు ఏకరక దుస్తుల పంపిణీ

**కామేపల్లి, సెప్టెంబరు15(జనం సాక్షి):**
విద్యార్థుల్లో ధనిక,పేద,కుల, మత వ్యత్యాసాలు తొలిగిపోయి సమభావం పెరిగేందుకు గిరిజన సంక్షేమ పాఠశాల లో విద్యార్థులకు ఏక రకం యూనిఫాంలు ఎంతో దోహదపడతాయని సర్పంచ్ జరపలా రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని టేకుల తండా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆయన చేతుల మీదుగా ఉచిత స్కూల్ యూనిఫాంలు, టైలు, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులంతా క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కాగా,విద్యార్థుల కోసం ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ చేస్తున్న కృషికి ప్రతిఫలంగా అధికారులు గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్రంలో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కమిషనర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల



మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుని అందుకున్నారు వారికి గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు అలాగే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా టైలు,బెల్టులను తయారు చేయించడాన్ని ఆయన పట్టుదలకు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.వీరన్న, ఉపాధ్యాయుడు ఎం.రాజా నాయక్, పంచాయతీ కార్యదర్శి.విజయ్, గ్రామ దీపిక ఎస్. ప్రమీల,మౌనిక, విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్,మహేష్, సోనియా,భద్రు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం.. రైతుకు అధిక లాభాలు

- రైతులంతా కనీసం ఎకరం ప్రకృతి వ్యవసాయం చేయాలి
- పెద్దిరెడ్డిగూడెం రైతు వేదికలో రైతు నేస్తం ద్వారా శిక్షణ
- రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన





**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి (డిఏఓ) బాబు రావు సూచించారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దిరెడ్డిగూడెం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఏఓ బాబు రావు మాట్లాడుతూ ప్రతి రైతు కనీసం ఒక ఎకరం విస్తీర్ణంలో తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, రసాయనిక సస్యరక్షణ మందుల వినియోగాన్ని నివారించి, స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకోవాలని తెలిపారు.

**పంట మార్పిడి.. బహుళ పంటల సాగు**

ప్రకృతి వ్యవసాయంలో నేలను ఏడాది పొడవునా ఏదో ఒక పంటతో కప్పి ఉంచాలని, పంట మార్పిడి, బహుళ పంటల విధానాలను పాటించాలని వ్యవసాయాధికారులు సూచించారు. 'పాడి పంట' విధానంలో భాగంగా పంటల సాగుతో పాటు ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెల పెంపకాన్ని చేపట్టి వాటి నుంచి లభించే సేంద్రియ ఎరువులను పొలాల్లో వినియోగించుకోవాలని వివరించారు. వ్యవసాయంలో సేంద్రియ వ్యర్థాలను వృథాగా పారేయకుండా కంపోస్ట్‌గా మార్చి పొలాల్లో ఉపయోగించుకోవచ్చని తెలిపారు. వరి సాగులో పచ్చిరొట్ట పైర్లను పెంచి నాట్లకు ముందు నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ పదార్థం పెరిగి సూక్ష్మజీవుల వృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

**జీవామృతం.. అజోల్లాతో నేలకు బలం**

వరి పొలాల్లో అజోల్లాను వినియోగించడం ద్వారా పంటకు నత్రజని లభిస్తుందని, పంట వివిధ దశల్లో జీవామృతం వినియోగించడం వల్ల అవసరమైన పోషకాలు అందడంతో పాటు పంటల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అధికారులు వివరించారు. సేంద్రియ పదార్థం పెరగడం వల్ల వానపాముల సంఖ్య పెరిగి నేలలో గాలి ప్రసరణ మెరుగుపడి నేల గుల్లబారుతుందని తెలిపారు. సేంద్రియ వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి నేలలో వినియోగించడం ద్వారా తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచడంతో పాటు పోషకాలు నెమ్మదిగా, ఎక్కువ కాలం పంటలకు అందేలా చేయవచ్చని పేర్కొన్నారు.

**విలువ జోడింపుతో అధిక ఆదాయం**

రైతులు పండించిన వరిని నేరుగా మార్కెట్‌లో విక్రయించకుండా, విలువ జోడింపు ప్రక్రియ ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులు తగ్గి రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఏడీఏ రవికుమార్, ఎంఏఓ అనూష, ఏఈఓ సంధ్యారాణి, పెద్దిరెడ్డిగూడెం ఉపసర్పంచ్ వేముల నరేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమంలో

# గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

**కల్లూరు సెప్టెంబర్ 15(జనంసాక్షి)** సెప్టెంబర్ 9 నుండి 30 వరకు జరుగు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పేరువంచ సెక్టార్ పరిధిలోని తిరువూరుక్రాస్ రోడ్ , శ్రీరాంపురం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టర్ సూపర్వైజర్ భవాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుపోషణ బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలని అన్నారు. గర్భిణి స్త్రీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. బాలింతలు, తీసుకోవాల్సిన పోషకాహారం , అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు, గర్భిణీ బాలింతలకు అందించే హాట్ కూక్కుడ్ మీల్ గురించి అవగాహన కల్పించారు. పోషక పదార్థాల ప్రదర్శన, ప్రీస్కూల్ మెటీరియల్ ప్రదర్శననిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకుసీమంతాలు, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, అంగన్వాడి టీచర్లు ఖమ్మంపాటి రాణి, తాళ్ల లిల్లీ జానీ, ఆశా కార్యకర్త సునీత, గ్రామస్తులు తల్లులు పాల్గొన్నారు.





## ఎంబీబీఎస్ సీటు సాధించిన తోటకూరి గోమతికి ఘనంగా సన్మానం

**చింతకాని , సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** చింతకాని మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన తోటకూరి గోమతి తొలి ప్రయత్నంలోనే నీట్ యూజీ పరీక్షలో అఖిల భారత స్థాయిలో,రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించింది గ్రామం నుంచి ఎంబీబీఎస్ చదువుతున్న తొలి విద్యార్థిగా గోమతి నిలవడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు(శివ) ఆధ్వర్యంలో గోమతిని, ఆమె తల్లిదండ్రులు తోటకూరి సత్యం?అరుంధతి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై నరేష్ గోమతి విజయాన్ని అభినందించారు. ఇటీవల మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం మధిరలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న సామినేని వంశీకృష్ణ ను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. గోమతి, వంశీ సాధించిన విజయాలు గ్రామంలోని విద్యార్థులు, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు యువత మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్తపల్లి మల్లేశ్వరరావు,పోతగాని పుల్లారావు గ్రామస్తులు పాల్గొన్నారు .

# ఖాళీ స్థలాలను శుభ్రం చేయాలి

## దోమల నియంత్రణకు పంచాయతీ చర్యలు చేపట్టాలి

## సీపీఎం నాయకుడు దండి రాములు



**అశ్వాపురం సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలు పిచ్చిచెట్లు, చెత్తాచెదారంతో నిండిపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మల్లెలమడుగు గ్రామ శాఖ కార్యదర్శి, రెండో వార్డు సభ్యుడు దండి రాములు అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలంలో పిచ్చిచెట్లు, నిల్వ నీరు దోమల వృద్ధికి అనుకూలంగా మారే అవకాశం ఉన్నందున ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే ఖాళీ స్థలాలను గుర్తించాలని కోరారు. స్థల యజమానులకు ముందుగా సమాచారం ఇచ్చి పరిశుభ్రత పాటించేలా సూచించాలని, అవసరమైన చోట నోటీసులు జారీ చేయాలని దండి రాములు కోరారు. ముఖ్యంగా నివాస ప్రాంతాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్య చర్యలు చేపడితే దోమల బెడద నుంచి స్థానిక ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అన్నారు. అదేవిధంగా అనేక చోట్ల వీధిలైట్లు వెలగడం లేదని వెంటనే వీధిలైట్లు వేయించాలని కోరారు. ఒకపక్క దోమలు బెడద వీధిలైట్లు లేకపోవడంతో విషపురుగులు క్రిమి కీటకాలు ప్రజలకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వెంటనే వీధిలైట్లు వేయించాలని కోరారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని దండి రాములు డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల అధికారి ఎంపీడీవో మల్లెలమడుగు గ్రామం పై దృష్టి సారించి శానిటేషన్ పనులు చేపట్టడంతో పాటు,సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

## మతాలకు అతీతంగా వినాయకుడికి విగ్రహ కానుక

### చంద్రుగొండలో హిందూ?ముస్లిం ఐక్యతకు నిదర్శనం



**చంద్రుగొండ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో మత సామరస్యానికి అద్దం పట్టే ఘటన చోటుచేసుకుంది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు ఎండీ ఫజల్ బక్షి మతాలకు అతీతంగా వినాయకుడి విగ్రహాన్ని కానుకగా అందించారు. అంతేకాకుండా స్వయంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఫజల్ బక్షి పిలుపునిచ్చారు. హిందూ పండుగకు ముస్లిం సోదరుడు విగ్రహాన్ని బహూకరించి, ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం హిందూ?ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఫజల్ బక్షి చూపిన ఈ సోదరభావాన్ని గ్రామస్తులు హర్షిస్తూ అభినందించారు.

# రూ.52 వేల నగదు తిరిగి ఇచ్చిన ఆపరేటర్ విజయ్

## అభినందించిన మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి..



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 15(జనంసాక్షి)** నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌ను ఖమ్మం రూరల్ ఏదూలాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం అభినందించారు. వివరాల్లోకి వెళితే.. ఏదులాపురం మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బుద్ధి విజయ్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆకుల లక్ష్మి పొరపాటున రూ.52,000 జమ చేశారు. ఈ విషయం తెలుసుకున్న విజయ్ వెంటనే స్పందించి, నగదు తన ఖాతాలోకి పొరపాటున జమ అయినట్లు గుర్తించి, సంబంధిత వ్యక్తిని సంప్రదించారు. అనంతరం రూ.52,000 మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా తిరిగి పంపించి తన నిజాయితీని చాటుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, తోటి సిబ్బంది వినయ్, రాజేశ్వరి, కృష్ణవేణి, సంధ్య విజయ్‌ను అభినందించారు. ప్రజల్లో విశ్వాసం పెంచేలా నిజాయితీగా వ్యవహరించిన విజయ్‌ను ఈ సందర్భంగా కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# రైల్వే గేట్ సెంటర్‌లో ఆకట్టుకుంటున్న ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయకుడు

మధిర, సెప్టెంబర్ 15 (జనంసాక్షి): మధిర పట్టణంలోని రైల్వే గేట్ సెంటర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయకుడు భక్తులు, పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 20 సం వత్సరాలుగా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఉత్సవాల సందర్భంగా కమిటీ సభ్యులు ఎంతో వ్యయప్రయాసలు చేస్తూ భారీ ఎత్తున వినాయక విగ్రహ ఊరేగింపును నిర్వహించడం, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గత రెండు దశాబ్దాలుగా భక్తుల ఆదరణను పొందుతూ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి



వినాయకుడిని ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా వినాయక నిమజ్జన ఊరేగింపును భారీ జనసమీకరణతో వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా ప్రకటించాలి

## రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి: కమటం వెంకటేశ్వరరావు

**అశ్వాపురం సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం అశ్వాపురం ఏఐటీయూసీ కార్యాలయంలో మేలపుర సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది మంది త్యాగాలు చేశారని తెలిపారు. భూమి, భుక్తి, విముక్తి, సమానత్వం కోసం సాగిన ఈ పోరాటం ఫలితంగా సుమారు 24 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగిందన్నారు. చారిత్రక వాస్తవాలను వక్రీకరించడం సరికాదని, పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భావితరాలకు




అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్, రాయపూడి రాజేష్, ఏడేళ్లి కమలాకర్, జక్కుల రామచందర్, కొత్తపల్లి సత్యనారాయణ, అక్కినపల్లి నాగేంద్ర, రెడ్డిబోయిన వెంకన్న, బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను మోసం చేసిన రేవంత్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

## బిఆర్ఎస్ జిల్లా గిరిజన నాయకుడు మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

**కామేపల్లి,సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో పరిపాలిస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పై తీవ్రంగా గిరిజన నాయకులు మండిపడ్డారు. వారు చేస్తున్న తీరును గిరిజనులను చేస్తున్న తీవ్ర అన్యాయాన్నికి జీర్ణించుకోలేక పోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడం లేదని బిఆర్ఎస్ గిరిజన ఉమ్మడి జిల్లా నాయకుడు , కృష్ణ ప్రసాద్ నాయక్ విమర్శించారు. గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని,ఎన్నికల తరువాత వారి సంక్షేమాన్ని,ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధిని విస్మరిస్తూ తీవ్ర అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు.?ఎన్నికల వేళ గిరిజనులకు 12% రిజర్వేషన్లు చట్టపరంగా కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ప్రస్తుతం అమలులో ఉన్న 10% రిజర్వేషన్లను కూడా సరిగా అమలు చేయకపోవడం దారుణమన్నారు. గిరిజను లకు రాజకీయంగా రావాల్సిన క్యాబినెట్లో ఉన్న మంత్రి పదవి ప్రాతినిధ్యాన్ని, ఇవ్వకపోవడం గిరిజన భూములను లాక్కోవడం, గిరిజన హక్కులను కాలరాయడం కాంగ్రెస్ నైజమని మండి పడ్డారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను మళ్లించడమే కాకుండా,గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.?అలాగే, గిరిజను లకు 10% రిజర్వేషన్లు కల్పించి,ఆదివాసీ గూడేలలో మౌలిక సదుపాయాలు కల్పించి,గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడింది కేవలం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తుచేశారు. రానున్న రోజుల్లో గిరిజనులు,



ఆదివాసీల హక్కుల సాధన కోసం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల గిరిజన నాయకులు ఎల్.భీమా,ఎల్. బాలాజీ,డి.కిషన్, డి.రవి,డి. నరసింహారావు, సోమేశ్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాలు

○ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు..

○ ప్రతిరోజూ వెయ్యిమందికి పైగా అన్నదానం..

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 15 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మడలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఆర్చి వద్ద కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.




**- రెండో రోజూ అన్నదాన సేవ**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రెండో రోజు కూడా వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు. భక్తులు, దాతలు, స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించదలచిన దాతలు ఆలయ కమిటీని సంప్రదించి తమ వంతు సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# అంబేద్కర్‌పై అవమానకర రచనకు నిరసన

## హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని మాల జేఏసీ డిమాండ్.

**అశ్వాపురం సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను "కల్పిత నాయకుడు"గా పేర్కొంటూ పుస్తకం రచించడాన్ని నిరసిస్తూ అశ్వాపురం మండల కేంద్రంలో మాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జేఏసీ నాయకుడు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ చరిత్ర, సామాజిక పోరాటాలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివాదాస్పద పుస్తకాన్ని వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి నిరసన తెలిపారు. అంబేద్కర్ గౌరవాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మద్దెల అన్నపూర్ణ, తోటమళ్ల నిర్మల, చెలికాని శ్రీను, రావుల రాధమ్మ, మేకల భాస్కర్, జూపెల్లి ధ్రువకుమార్, మోహన్‌నాయక్, మంద రాంబాబు, తోట రమేష్, ఉండేటి రాజేష్, మేకల జార్జీ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌పై అవమానకర రచనకు నిరసన

## హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని మాల జేఏసీ డిమాండ్

**అశ్వాపురం సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను "కల్పిత నాయకుడు"గా పేర్కొంటూ పుస్తకం రచించడాన్ని నిరసిస్తూ అశ్వాపురం మండల కేంద్రంలో మాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జేఏసీ నాయకుడు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ చరిత్ర, సామాజిక పోరాటాలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివాదాస్పద పుస్తకాన్ని వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి నిరసన తెలిపారు. అంబేద్కర్ గౌరవాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మద్దెల అన్నపూర్ణ, తోటమళ్ల నిర్మల, చెలికాని శ్రీను, రావుల రాధమ్మ, మేకల భాస్కర్, జూపెల్లి ధ్రువకుమార్, మోహన్‌నాయక్, మంద రాంబాబు, తోట రమేష్, ఉండేటి రాజేష్, మేకల జార్జీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో
# తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనాలు



**చండ్రుగొండ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** చండ్రుగొండ మండలం పోకలగూడెం క్లస్టర్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బెండాలపాడు, రావికంపాడు గ్రామాల రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొర్రా లలిత, దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, ఉప సర్పంచ్ బానోత్ బాలు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీసం శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడకుండా సహజ వనరులతో పంటలు సాగు చేయడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఆవు పేడ, ఆవు మూత్రం, జీవామృతం, ఘన జీవామృతం వంటి సహజ వనరులను వినియోగించాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చకుండా పొలంలోనే వినియోగించడం, అంతర పంటలు సాగు చేయడం, పంట మార్పిడి, నేలలో తేమను కాపాడటం వంటి పద్ధతులతో సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని తొలుత కొంత భూమిలో ప్రయోగాత్మకంగా చేపట్టి, అనుభవం ఆధారంగా విస్తరించాలని అధికారులు సూచించారు. అనంతరం రైతులు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేసి, పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట డివిజన్ ప్రకృతి వ్యవసాయ మిషన్ అధికారులు, చండ్రుగొండ వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, క్లస్టర్ పరిధిలోని రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మండల అధికారులపై ముచ్చర్ల వాసుల తీవ్ర ఆగ్రహం

- గ్రామంలో పడకేసిన తాగునీటి సరఫరా పట్టించుకోని మిషన్ భగీరథ ఏఈ
- గ్రామ పంచాయితీ ట్యాంకరే దిక్కు... గొంతు తడుపుకుంటున్న గ్రామ ప్రజలు
- చొరవ చూపిన గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ




**కామేపల్లి, సెప్టెంబర్ 15(జనం సాక్షి):** గ్రామ ప్రజలకు ఇంటింటికీ రక్షిత తాగునీరు అందిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'మిషన్ భగీరథ' పథకం ద్వారా ప్రజలకు అందించవలసిన త్రాగునీటి సమస్యల పై అధికారులు న్యాయం చేయక పట్టించుకోకపోక గాలికి వదిలేశారు ఇలా కామేపల్లి మండలంలో అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. మండలంలోని ముచ్చర్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా భగీరథ నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవడంతో మిషన్ భగీరథ అధికారుల తీరుపై గ్రామస్తులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామ -సర్పంచ్ స్పందనతో తాత్కాలిక ఊరట**

గ్రామంలో నీటి కొరత తీవ్రమవడాన్ని గుర్తించిన స్థానిక సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సోమవారం తక్షణమే స్పందించారు. ఆమె సొంత చొరవతో నీటి ట్యాంకర్‌ను తెప్పించి, గ్రామంలోని పలు వీధులకు నీటిని సరఫరా చేయించారు. సర్పంచ్ చొరవతో తాత్కాలికంగా దాహార్తి తీరినప్పటికీ, అసలు సమస్యను పరిష్కరించడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**సరఫరా పునరుద్ధరించకుంటే ఆందోళన బాట!**

ప్రజాప్రతినిధులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూ ప్రజల ఇబ్బందులను తీరుస్తున్నా, సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా మిషన్ భగీరథ అధికారులు నిద్రమత్తు వదిలి, గ్రామానికి భగీరథ నీటి సరఫరాను తక్షణమే సక్రమంగా పునరుద్ధరించాలని, లేనిపక్షంలో మండల కేంద్రంలో అధికారుల తీరుకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. అలాగే గత 15 రోజుల ముందు ఇదే వ్యవహారం మొదలైనప్పటికీ పత్రిక ద్వారా పర్చూరించడంతో అధికారులు స్పందించి ఏదో ఒక సమస్యని తీసుకొచ్చి చెప్పినప్పటికీ గ్రామ ప్రజలు సొద్దుకు ఉన్నారు.

**మళ్లీ అదే సమస్య ఎదురయింది మిషన్ భగీరథ**

ఏ ఈ స్పందించకపోవడంతో మంచినీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకొని తీరపైకి వచ్చింది జిల్లా అధికారులు స్పందించి ప్రజల దాహం తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అట్టు జిల్లా అధికారులను నిలదీస్తామని ప్రజలు నాయకులు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

# మధిర ప్రాంతీయ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

- రోగులకు కార్పొరేట్ వైద్యమే ప్రభుత్వ ధ్యేయం
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

**మధిర, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల తీరును మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాల మేరకు మధిరలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ముందస్తు సమాచారం లేకుండా ఆమె ఆసుపత్రికి రావడంతో సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. తనిఖీల్లో భాగంగా చైర్ పర్సన్ నేరుగా వివిధ వార్డులకు వెళ్లి రోగులను పలకరించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, డాక్టర్ల పనితీరు,మందుల పంపిణీ తీరుపై ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న భోజన వసతుల నాణ్యతను స్వయంగా పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పీడియాట్రిక్ (చిన్న పిల్లల) వార్డును సందర్శించి, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అనంతరం ఆసుపత్రి రికార్డులు, సిబ్బంది హాజరుపట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. విధులకు గైర్హాజరైన వారి వివరాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. వైద్యులు, సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. విధుల్లో ఎవరి నిర్లక్ష్యాన్ని లేదా అలసత్వాన్ని సహించేది లేదని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. శామ్యూల్ పాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిరియాల వెంకట రమణ గుప్త,వైస్ చైర్మన్ కోన ధని కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ రమణ నాయక్,నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి తదితరులు ఉన్నారు.





# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే: కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు

**మధిర, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టమని, ఆ రోజు నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని తెలంగాణ విమోచన దినోత్సవంగా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మధిరలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి వేర్వేరని స్పష్టం చేశారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో భాగమైందని, ఆ చారిత్రక ఘట్టాన్ని "విలీన దినం", "ప్రజా పాలన దినం" వంటి పేర్లతో పలుచన చేయడం చరిత్రను వక్రీకరించడమే నన్నారు. ఓటు బ్యాంకు కోసం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నాటి జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను పక్కన పెట్టి సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని శ్రీధర్ రెడ్డి విమర్శించారు. పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదని, తెలంగాణ ప్రజల రక్తంతో రాసిన విమోచన చరిత్రను ఏ రాజకీయ పార్టీకి నచ్చినట్లు మార్చే హక్కు లేదు అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సెప్టెంబర్ 17 విమోచన ఘట్టానికి మొత్తం కీర్తిని ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టబెట్టడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనన్నారు. నిజాం, రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమర



యోధులు, సామాన్య ప్రజల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. పరకాల, భైరాన్‌పల్లి వంటి వీరగాథలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలని, వాటిని పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షన పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్,జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరావు,అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, జిల్లా బిజ మోర్చా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్,

# ప్రభుత్వ విద్యను కాపాడటంలో ప్రభుత్వం విఫలం




**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పిడిఎస్యు ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్ ముందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలు మూసివేతను నిలిపివేసి, మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై అసెంబ్లీ సాక్షిగా చర్చించాలని, ఉన్నత విద్యకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు, నిర్మాణంలో ఉన్న విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించేదుకు జిల్లా మంత్రులు చొరవ చూపాలని, ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని, ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. విద్యార్థులపై పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించాలని ,ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక అనేక మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక, ఉన్నత విద్యలో ప్రవేశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు సురేష్, హరి చంద్ర ప్రసాద్, నవ్య, కావ్య, అలేఖ్య నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధే లక్ష్యం

○ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్ అచ్చమ్మ



**కామేపల్లి,సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ముందుకు సాగుతున్నామని సర్పంచ్ అరెం అచ్చమ్మ స్పష్టం చేశారు. మండలంలోని కెప్టెన్ బంజర గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అచ్చమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు అనంతరం గ్రామ సర్పంచ్ అరెం అచ్చమ్మ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ జిపిఓ వెంకన్న , సెక్రటరీ రామ్ లాల్, రేషన్ డీలర్ విజయ్, ఉపసర్పంచ్ పవన్, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లెలమడుగు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయం హామీ

## సమస్యలపై సర్పంచ్ మచ్చ నరసింహరావు వినతిపత్రం



**అశ్వాపురం సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** మల్లెల మడుగు గ్రామ పంచాయతీలో నెల కొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ మచ్చ నరసింహరావు మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఆవుల రవి, సామకూర వెంకన్న, బచ్చురమణ, గంగరాజు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**చంద్రుగొండ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఖమ్మంలో ఈనెల 28న నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం బహిరంగ సభను, 29, 30 తేదీల్లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రుగొండ మండల కేంద్రంలో జాతీయ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే ఉమర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, విద్యుత్, విత్తన, ఉపాధి హామీ చట్టాల్లో ప్రతిపాదిస్తున్న మార్పులు, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలకు రైతులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘం నాయకులు కారం వెంకటేశ్వర్లు, వరికోటి వెంకట్రావు, కిషన్, బద్రు, పుల్లయ్య, లక్ష్మయ్య, డి.బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే రైతు కూలి సంఘం మహాసభలు జయప్రదం చేయండి



**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :** సెప్టెంబర్ 28 29 30 తారీకులలో అఖిల భారత స్థాయి రైతు కూలీ సంఘనీ జాతీయ నాలుగో మహాసభలు మన ఖమ్మం పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభలను విజయవంతం చేయాలని రైతు కూలీలకు పిలుపునివ్వటం జరిగింది. తిరుమలాయపాలెం మండలం జింకల గూడెం,తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు,హస్నాబాద్ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ సంఘం పోస్టర్లు ఆవిష్కరించటం జరిగింది. అనంతరం అఖిలభారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గొర్రెపాటి వీరస్వామి మాట్లాడుతూ దేశానికి రైతే రాజు అని చెబుతున్న ప్రభుత్వాలు రైతుల పట్ల కూలీల పట్ల వివక్షత చూపిస్తూ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రమాదం పాలకులు చేస్తున్నారని పండించిన పంటలకు గిట్టుబాటు ధర మద్దతు ధర లేకుండా వారు నిర్ణయించిన రేటుకే మార్కెట్లో సరుకును ఇవ్వాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులను మరింత సంక్షోభంలో నెట్టివేసే ప్రమాదం ఉందని తక్షణమే ఆ చట్టాలను ఉపసంహరించు కోవాలని వారు అన్నారు. దేశం గర్వించదగే విధంగా 16 రాష్ట్రాల నుండి ప్రతినిధులు మన ఖమ్మం చేరుకొని ఖమ్మం పట్టణంలో సెప్టెంబర్ 28న డిగ్రీ కాలేజ్ మైదానంలో భారీ బహిరంగ సభ ఉంటుందని రైతు కూలీలు కార్మికుల కర్షకులు వేలాదిమంది పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యదర్శి అచ్చ ఉప్పలయ్య మండల నాయకులు పోలేపొంగు నాగయ్య,పేరెం వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, పట్టాభి, షబ్బీర్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో హరుడు.. హైదరాబాద్‌లో భాస్కరుడు!

- కేటీపీఎస్ అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో పోస్టింగులు?
- ప్రమోషన్లపై సమగ్ర విచారణ జరపాలి
- నేషనల్ అంబేద్కర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్ డిమాండ్

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** కేటీపీఎస్ ఏడవ దశతో పాటు వివిధ విద్యుత్ కేంద్రాల్లోని ఖాతాలు, పరిపాలన విభాగాల్లో పోస్టింగులు, పదోన్నతులు, కీలక బాధ్యతల కేటాయింపుల విషయంలో అర్హులైన ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందనే ఆరోపణలపై ఉన్నతస్థాయి సమగ్ర విచారణ జరపాలని నేషనల్ అంబేద్కర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్ డిమాండ్ చేశారు.కేటీపీఎస్ ఖాతాల విభాగంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్?1 (ఎస్ఏఓ?1), అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్?5 (ఏఏఓ?5) పోస్టులు, సుమారు పదేళ్లుగా ఒకే చోట కొనసాగుతున్న అధికారుల వ్యవహారం, మంజూరైన పోస్టుల స్థితి, అర్హత ఉన్న సీనియర్ ఉద్యోగులను పక్కనపెట్టి కొందరికి ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత రికార్డులను పరిశీలించి నిజానిజాలు తేల్చాలని ఆయన కోరారు."పాల్వంచలో హరుడు.. హైదరాబాద్‌లో భాస్కరుడు" అనే విధంగా కొందరి ప్రభావం కొనసాగుతోందనే ఆరోపణలు ఉద్యోగుల్లో చర్చకు వస్తున్నాయని, హైదరాబాద్ కేంద్రంగా బినామీ పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యవహారాలు నడుస్తున్నాయనే ఆరోపణలు కూడా తమ దృష్టికి వచ్చాయని రాజేష్ పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో విజిలెన్స్ అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి తేల్చాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి విద్యుత్ కేంద్రంలో ఖాతాలు, పరిపాలన విభాగాల్లో తమకు అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే పదవులు, కీలక బాధ్యతలు కట్టబెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని, పదోన్నతికి అర్హత ఉన్నా లేకపోయినా కొందరికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో స్పష్టం చేయాలని అన్నారు.ముఖ్య ఇంజనీర్ (ప్రసారం, పంపిణీ) (సీఈ?టీ అండ్ డీ) పరిధిలో ఉన్న పోస్టును ఏడవ దశకు తీసుకువచ్చి ఒక వ్యక్తికి కేటాయించడం వెనుక ఉన్న నిబంధనలు, అధికారిక ఉత్తర్వులు, కారణాలను బహిర్గతం చేయాలని రాజేష్ డిమాండ్ చేశారు. ఇలాంటి నిర్ణయాలకు సంబంధించి చైర్మన్, డైరెక్టర్లు ఎందుకు స్పందించడం లేదని, సంస్థలో ఇలాంటి వ్యవహారాలపై ఉన్నత యాజమాన్యం దృష్టి పెట్టకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు.మహిళా ఉద్యోగులను కూడా ఉపయోగించుకుంటూ పరిపాలనా వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, వాటిపై కూడా ఎటువంటి పక్షపాతం లేకుండా విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని ఆయన కోరారు."అధికారాన్ని అడ్డుపెట్టుకుని అర్హులైన దళిత ఉద్యోగులకు మాత్రమే కాదు, ఇతర కులాలకు చెందిన ఉద్యోగులకు కూడా అన్యాయం జరిగితే నేషనల్ అంబేద్కర్ సేన సహించదు. మా సంఘం కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా పనిచేస్తుంది" అని తాలూకా రాజేష్ స్పష్టం చేశారు.పదోన్నతి రికార్డులు, సీనియారిటీ జాబితాలు, రోస్టర్ పాయింట్లు, పోస్టింగ్ ఉత్తర్వులు, బదిలీ విధానం అమలు, మంజూరైన పోస్టులు, దీర్ఘకాలిక పోస్టింగులు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే సంబంధిత దర్యాప్తు సంస్థల ద్వారా కూడా విచారణ జరిపించాలని కోరారు."రియల్ ఎస్టేట్ వ్యవహారాలు, అధికార దుర్వినియోగం, పోస్టింగులు?పదోన్నతుల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నప్పుడు విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారు? అవసరమైతే నేర పరిశోధనా విభాగం (సీఐడీ), కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) వంటి దర్యాప్తు సంస్థలు కూడా వాస్తవాలను పరిశీలించాలి. సంస్థ ఉన్నతాధికారులు, చైర్మన్, డైరెక్టర్లు తక్షణమే స్పందించి ఉద్యోగుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలి" అని రాజేష్ అన్నారు.ఎస్ఏఓ?1 పోస్టును సీనియారిటీ లేకుండా కట్టబెట్టడమేంటి? పదోన్నతిలో వచ్చిన వ్యక్తికి ఎస్ఏఓ?2 ఇవ్వకుండా రహస్యాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే సీనియారిటీ ఉన్న, పదోన్నతి పొందిన వ్యక్తికి ఎస్ఏఓ?1 పోస్టు ఇవ్వకపోతే హైదరాబాద్‌లో సంబంధిత మంత్రివర్యులను, విద్యుత్ శాఖ మంత్రిని, ఇంధన శాఖ



కార్యదర్శిని, చైర్మన్, డైరెక్టర్లను, సంబంధిత అధికారులను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.ఎస్ఏఓ?1 అధికారి పెత్తనమా? లేక డీవైసీసీఏ (ఆజఅఅం) పెత్తనమా? మొత్తం వ్యవహారాన్ని ఎస్ఏఓ?1 అధికారే నడిపిస్తున్నారని, ఆమె ఈ విధంగా వ్యవహరించడానికి ఎవరి అండదండలు ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో శాఖను భ్రష్టుపట్టిస్తున్నారని ఆరోపిస్తూ, సంబంధిత అధికారులను తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగుల సమస్యలపై అధికారులు స్పందించకపోతే ప్రతి విద్యుత్ కేంద్రంలోనే కాకుండా హైదరాబాద్ విద్యుత్ సౌధ గేటు ముందు శాంతియుత ధర్నా, నిరసనలు చేపడతామని, అవసరమైతే నిరాహార దీక్ష కూడా చేపడతామని ఆయన హెచ్చరించారు."విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఖాతాలు, పరిపాలన విభాగాల ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తాను. ఏ ఉద్యోగికి ఎలాంటి అన్యాయం జరిగినా నేషనల్ అంబేద్కర్ సేన అండగా ఉంటుంది. ఉద్యోగులు తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావాలి. న్యాయం జరిగే వరకు వారి తరఫున పోరాడుతాం" అని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్ తెలిపారు.

## డ్రైవర్ల మృతి పట్ల అబ్దుల్ హకీమ్ సంతాపం





ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) ఖమ్మం జిల్లా ఆవిర్భావం నాటి సీనియర్ ప్రభుత్వ డ్రైవర్ షేక్ సుల్తాన్ మియా, విద్యుత్ శాఖలో డ్రైవర్గా పనిచేసిన షేక్. సాందు మియా , మృతి పట్ల ప్రభుత్వ డ్రైవర్ల సంఘం, మాజీ అధ్యక్షులు అబ్దుల్ హకీమ్, సంఘ నాయకులు, తీవ్ర సంతాపాన్ని తెలిపారు. వీరిద్దరూ తాము పని చేస్తున్న శాఖలలో మంచి గుర్తింపు పొందారని, అధికారులచే ప్రశంసలు అందుకున్నారని,వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఎన్ఎస్పీ కాలనీలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు



ఖమ్మం, (జనంసాక్షి) : భారతదేశ ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఎన్ఎస్పీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లు, విశ్రాంత ఇంజనీర్లు, అధికారులు పాల్గొని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ రంగంలో విశ్వేశ్వరయ్య చేసిన అపారమైన సేవలను, దేశ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆలోచనలు, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం నేటి ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఎస్ఈ (ఐబీ), ఖమ్మం; వెంకట్రామ్, ఈఈ; యుగంధర్, ఈఈ, ఆర్అండ్బీ; సత్యంబాబు, రిటైర్డ్ ఇంజనీర్; డి.వి.ఎన్. చౌదరి; హన్మంతరావు; మధుసూదన్రావు, రిటైర్డ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్, రోడ్లు?భవనాల శాఖ, విద్యుత్ శాఖలకు చెందిన డీఈలు, ఏఈఈలు, ఏఈలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు కార్యక్రమంలో పాల్గొని ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల సంక్షేమానికి ఉపయోగిస్తూ మరింత బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

## నూతన ట్రాన్స్ ఫార్మర్లకు టెండర్ల ప్రక్రియ

- ○రాతోని,తాళ్లపెంట ఎత్తిపోతల పనులు త్వరలో ప్రారంభం..
- ○పెనుబల్లి ఐ.బి.డీఈఈ వెల్లడి..
- ○పనిచేయని లిఫ్టు లపై జనం సాక్షిలో వరుస కథనాలు..

పెనుబల్లి, సెప్టెంబర్ 15(జనంసాక్షి)

ఆగిపోయిన పెనుబల్లి రాతోని, తాళ్లపెంట ఎత్తిపోతల పథకాల మరమ్మతుల్లో భాగంగా నూతన ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడానికి టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందని నీటిపారుదల శాఖ పెనుబల్లి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( డీఈఈ) సీహెచ్ రామారావు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల కాపర్ వైర్లు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేయడంతో రెండు ఎత్తిపోతల పథకాలు గత ఐదు నెలలుగా పనిచేయడం ఆగిపోయాయి. దీంతో రైతులు పడిన ఇబ్బందులు, మానసిక వేదనలు తెలిసినదే. ట్రాన్స్ఫార్మర్ల వైర్ల చోరీ కారణంగా మూలనపడ్డ ఎత్తిపోతల పథకం పై" జనం సాక్షి" పత్రికలో రైతుల కష్టాలపై వరుస కథనాలు ప్రచురించి అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడం పాఠకులకు విధితమే. ఈ



యాద్రాద్రి భువనగిరి జనంసాక్షి

వర్షాభావంతో బీళ్లుగా మారిన ఎగువ ప్రాంతాలు

గోదావరి జలాలతో కళకళలాడుతున్న దిగువ ప్రాంతాలు

వెలవెలబోతున్న రాతోని ఆయకట్టు ఎండిపోతున్న నారుమళ్లు



సీతారామ ప్రాజెక్టు నీటికి నోచుకోని పెనుబల్లి రైతులు

- లిఫ్టు ట్రాన్స్ఫార్మర్లు దొంగల పాలు
- నిరుపయోగంగా ఎత్తిపోతల పథకం

పెనుబల్లి, జూలై 14 (జనం సాక్షి) : పెనుబల్లి మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాల రైతులకు రాతోని చెరువు ఎత్తిపోతల పథకం ఓ వరప్రదాయిని వంటిది. పక్కనే ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువకు వచ్చే కృష్ణా జలాలకు తోడు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు కూడా



నేపథ్యంలో రెండు గ్రామాల రైతుల విజ్ఞప్తి, ఆవేదనను అర్థం చేసుకున్న ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక కృషితో రాతోని ఎత్తిపోతల పథకానికి నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు రూ. 16.10 లక్షలు, తాళ్లపెంట ఎత్తిపోతల పథకానికి నూతన ట్రాన్స్ఫార్మర్ల కు రూ.21.75 లక్షలు మంజూరు చేయించారు. నిధులు మంజూరు కావడంతో అధికారులు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు టెండర్లను పిలిచి పూర్తి చేశారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు త్వరలో వాటిని ఏర్పాటు చేస్తారని డీఈఈ తెలియజేశారు. నూతన ట్రాన్స్ఫార్మర్ల తర్వాత రైతులు భద్రత ఏర్పాట్లు తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. ఇప్పటికే వరుసగా రెండు సంవత్సరాలు ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురయ్యాయని, మరోసారి ఇలా జరిగితే నిధులు మంజూరు చేసేది లేదని ఉన్నతాధికారులు స్పష్టంగా తెలియజేశారని, దీనిని కమిటీ సభ్యులు, రైతులు దృష్టిలో పెట్టుకొని నూతన ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ కల్పించుకోవాలని సూచించారు.

## కబడ్డీ పోటీలో రాష్ట్ర స్థాయికి ఎన్నికైన పరసా అహల్య



పెనుబల్లి సెప్టెంబర్ 15(జనంసాక్షి)

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన పరసా అహల్య రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయింది, పెనుబల్లి గ్రామానికి చెందిన పరసా మల్లికార్జునరావు, నాగమణి దంపతుల రెండవ కుమార్తె అహల్య పి ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ వీఎం బంజర్ లో 9వ తరగతి చదువుతుంది. ఆదివారం ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ అసోసియేషన్ వారు నిర్వహించిన కబడ్డీ సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ సత్యనారాయణ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బండి రాము తెలియజేశారు. చదువుతోపాటు కబడ్డీ పోటీల్లో మెరుగైన ఆటను ప్రదర్శిస్తున్న అహల్యను ఎంఈఓ, ఫిజికల్ డైరెక్టర్ తోపాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. మల్లికార్జునరావు ఇద్దరు కూతుర్లలో రెండవ కూతురైన అహల్య చదువుతోపాటు కబడ్డీ పోటీలలో రాణిస్తూ మెడల్స్ సాధిస్తూ మరో పక్క తన తండ్రికి పెద్ద కొడుకు లాగా అండగా ఉంటూ తండ్రిని మురిపిస్తున్న అహల్యను పెనుబల్లి గ్రామస్తులు అభినందిస్తూ కొనియాడుతున్నారు.

## ఖమ్మంలో కొలువుతీరిన భారీ వినాయక విగ్రహాలు

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)

వినాయక చవితి సందర్భంగా, ఖమ్మం పట్టణంలో శివాలయం సెంటర్లో, బ్రాహ్మణ బజార్లో,40 అడుగుల వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి, విధివిధానాలతో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతట ఘనంగా వినాయక చవితి భక్తి శ్రద్ధలతో, వేడుకలు జరుపుకున్నారు. ప్రత్యేకంగా, శివాలయం సెంటర్ బ్రాహ్మణ బజార్ లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయ సెంటర్ ప్రకృతి సిద్ధ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోనే అతి పెద్దదైన 40 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సాయి ప్రసన్న మాట్లాడుతూ.. 1994 సంవత్సరం నుంచి 2026 వరకు ప్రతి సంవత్సరం ప్రకృతి సిద్ధమైన మట్టితో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తూ వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం తమ కమిటీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వినూత్నంగా, భారీ ఆకారంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది ఏర్పాటు చేసిన 40 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం ఖమ్మం నగరంలోనే అతిపెద్ద వినాయక విగ్రహంగా నిలిచిందని అన్నారు. భారీ గణపతి విగ్రహాన్ని దర్శించుకునేందుకు ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయం సెంటర్కు తరలివస్తున్నారని తెలిపారు. కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గణపతి ఆశీస్సులు పొందుతున్నారని చెప్పారు.

వినాయక ఉత్సవాల సందర్భంగా శివాలయం సెంటర్ పరిసర ప్రాంతం భక్తులతో సందడిగా మారింది. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. గణనాథుడి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

"ప్రకృతి సిద్ధమైన మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజించడం ద్వారా భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని, గత సంవత్సరం జరిగిన అపశృతి దృష్టిలో ఉంచుకొని, ఈసారి అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని నిర్వాహకులు తెలిపారు.

వినాయక చవితి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు భక్తులు, ప్రజలు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.









## మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీళ్లన్నీ వృథా

### స్పందించని అధికారులు, తీవ్ర ఇబ్బందుల్లో గ్రామీణులు

### పొతునూరు సర్పంచ్ పెండ్యాల సంతోష్ రావు ఆవేదన

**పెద్దవూర సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
మండల పరిధిలోని పొతునూరు గ్రామం స్టేజి వద్ద, టోల్ గేట్ పక్కన అలాగే గట్టు నెమలిపూర్ స్టేజి వద్ద మిషన్ భగీరథ మంచినీళ్ల పైప్‌లైన్ పగిలిపోయి చాలా రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పొతునూరు గ్రామ సర్పంచ్ పెండ్యాల సంతోష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పైప్‌లైన్ పగిలిపోవడం వల్ల రోజూ వేల లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు వృథాగా రోడ్లపైకి చేరుతోందని, దీనివల్ల పొతునూరుతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్యపై మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్ అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లినప్పటికీ, ఇప్పటివరకు రూపాయి రిపేరు పని కూడా చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్లపై నీరు చేరి వాహనదారులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పగిలిపోయిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి గ్రామీణ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చాలని సర్పంచ్ పెండ్యాల సంతోష్ రావు కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ: ఎమ్మెల్యే బత్తుల

### 256 మందికి రూ.1.30 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం

జనంసాక్షి,మిర్యాలగూడ:
ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోం దని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం 256 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 30 లక్షల 50 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఇంచార్జిలు



## మిషన్ భగీరథ నీళ్లు వృథా

**వలిగొండ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**

మండలంలోని టేకుల సోమవారం- ఎదుళ్లగూడెం గ్రామాల మధ్య మెయిన్ రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ నుంచి నీరు వృథాగా పోతోంది. రోజూ విలువైన తాగునీరు వృథా అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే లీకేజీని అరికట్టి నీటి వృథాను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



## పెన్షన్ దరఖాస్తులపై ఇంటింటి విచారణ

**వలిగొండ,సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
అక్కంపల్లి గ్రామంలో పెన్షన్ దరఖాస్తులపై ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి విచారణ చేపట్టారు. గ్రామం నుంచి వచ్చిన మొత్తం 8 దరఖాస్తులపై లబ్ధిదారులను స్వయంగా విచారించి వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేపటి నుంచి వలిగొండ గ్రామంలోనూ పెన్షన్ దరఖాస్తులపై ఇంటింటి విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో శాంతిభద్రతలే ప్రధానం.. డిఎస్పీ రవి

### పీస్ కమిటీ సమావేశం.. డీజే నిర్వాహకులకు బైండోవర్

**జనంసాక్షి,మిర్యాలగూడ:**

వినాయక చవితి వేడుకల్లో శాంతిభద్రతలే ముఖ్యమని మిర్యాలగూడ ఇంచార్జి డి ఎస్పీ రవి అన్నారు మంగళవారం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో డీఎస్పీ , రూరల్ సీఐ పి.ఎన్.డి.ప్రసాద్, ఎస్సై లక్ష్మయ్య ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు, జాగ్రత్తలను వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా నిబంధనలు పాటిస్తూ శాంతి యుతంగా వేడుకలు నిర్వహించాలని కోరారు. రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సమస్యలు సృష్టించే డీజే నిర్వాహకులను ముందస్తుగా బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో అల్లరి మూకలుగా ఏర్పడి న్యూసెన్స్ సృష్టించడం, గొడవలకు కారణమయ్యేలా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఘనంగావినాయక చవితి వేడుకలు

**హాలియా జనం సాక్షి సెప్టెంబర్ 15**

అనుముల మండలంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలో సాగర్ రోడ్ లో హ లియా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మరియు కిరాణం అసోసియేషన్ జనరల్ మర్చంట్ ఆధ్వర్యంలో కిరాణం అసోసియేషన్ ప్రెసిడెంట్ చిటిపోలు శ్రీనివాసులు ఆధ్వర్యంలోవినాయక మండపం ఏర్పాటు చేశారు. గణనాధుని రంగురంగుల పూలతో లైటింగ్లతో అలంకరించి ఆలయ అర్చకుడు రమణశర్మ ఆధ్వర్యంలో మొదట గౌరీ పూజ దీపారాధన. స్వామి వారి ప్రతిష్ట నా నవగ్రహాల పూజ. క్షేత్రపాలకుడు ఆంజనేయులు ఆహ్వానించి. సంకనాధారణ అష్టోత్తర నామాలతో ఘనంగా పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ. ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకు చీదళ్ళ లింగయ్య . పాంపాటి శీను. గజ్జ ల వెంకన్న చిటిపో లు శ్రీను దంపతులు పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలపోలు శేఖర్ ఊర వేణు మంచుకొండ ప్రభాకర్. కొండూరు వెంకటేశ్వర్లు. మంచుకొండ వెంకన్న. వీరమా ళ్ళ కృష్ణయ్య . వనిత క్లబ్బు అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి వెంకటేశం గార్లపాటి శోభ వీరమళ్ళ కళ్ళ మ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో డీజేలకు నో పర్మిషన్..

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై లక్ష్మయ్య

జనంసాక్షి,మిర్యాలగూడ:
వినాయక చవితి వేడుకలను డీజే లకు పర్మిషన్ లేదని, నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య అన్నారు. మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పరిసర గ్రామాల్లో శాంతిభద్రతలకు, ప్రజల ప్రశాంత జీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా మండపాల వద్ద నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన సమయాల్లో, అనుమతించిన శబ్ద పరిమితుల్లోనే స్పీకర్లు, బ్యాండ్ తదితరాలను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా రాత్రివేళ అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేసి ప్రజలు, వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్న వారికి ఇబ్బందులు కలిగించవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు వినియోగించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ, ఇతర ఒత్తిళ్లకు తావులేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు.

## వై ఎస్ సి ఎ గణేశుడి వద్ద ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**వలిగొండ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో వై ఎస్ సి ఎ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడు వద్ద ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో విగ్రహ దాత గంగాపురం సతీష్ గౌడ్ కల్పన, జాల వలిభాష, పల్సం రాజు, కొండూరు అంజయ్య, గంగాపురం బుచ్చిబాబు, వెల్లంకి కొండలు, పబ్బు స్వామి, రచ్చ గణేష్, కొండూరు సాయి, పబ్బు వెంకన్న, కొండూరి భాస్కర్, ఆజాం, బిక్షపతి పబ్బు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల పై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి

**బొమ్మలరామారం సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
ఆలేరు ప్రజల గుండెల్లో నిలిచిన ప్రజానాయకుడు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఎప్పటికీ ప్రజాక్షేత్రంలో గెలవలేమని ప్రతిపక్ష నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన ఆలేరు ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిరస్థాయిగా ఉంటాడని తుర్కపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ధీరవత్ శంకర్ నాయక్ ,తుర్కపల్లి కాంగ్రెస్ మండల్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షాడ భాస్కర్ రెడ్డి, రాజారాం నాయక్ అన్నారు మంగళవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నామని ఎవరు అధికారంలో ఉన్న ఎవరు అధికారంలో లేకపోయినా తమ వ్యాపారం భూముల వ్యాపారమనీ వారు తెలిపారు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సన్నితంగా ఉన్నామని తమకు పార్టీలో పదవులు ఇచ్చినంత మాత్రాన తాము చేస్తున్న రియల్ వ్యాపారంలో బీర్ల ఐలయ్యకు కూడా సంబంధం ఉందని ప్రతిపక్షాలు ఆరోపించడం ఎంత మట్టుకు సబబు అని ఆరోపించారు.బొమ్మలరామారం మండల కేంద్రంలోని రంగాపూర్ బొమ్మలరామారం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 76. 78 .142 .143 లోని 14 ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి



అసలు పట్టాదారులైన ఎర్వ శశికాంత్ రెడ్డి సన్నాఫ్ మోహన్ రెడ్డి వారి దగ్గర నుంచి మేము లీగల్ పరంగా భూమికి సంబంధించిన అన్ని పత్రాలను చూసి కొనుగోలు చేశామని మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో పట్టాదారులతో కలిసి వెల్లడించారు కేవలం కొంతమంది రాజకీయంగా మేము చేస్తున్న వ్యాపారానికి ఇబ్బంది కలిగించి దాంతోపాటు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను రాజకీయంగా ఎదుర్కోలేక భూముల వ్యాపారం అంటగడుతూ అతనిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. భూమికి సంబంధించి ఎవరైతే ఆరోపణలు చేస్తున్నారో ప్రజాక్షేత్రంలో వారి దగ్గర ఉన్న పత్రాలను తీసుకొని రావాలని ప్రశ్నించారు. భూమికి సంబంధించిన అసలు పట్టాదారులను సంబంధిత పత్రాలతో రప్పిస్తామని ప్రజాక్షేత్రంలో ఎవరు దోషులు తేలు తుందని అన్నారు. భూమి పట్టాదారులు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ మా ఆర్థిక అవసరాల కోసంమే మా భూమిని శంకర్ నాయక్, శాడ భాస్కర్ రెడ్డి, రాజారాం నాయక్ కు అమ్మకం జరిపినట్లు దీనిలో ఎవరి ప్రమేయం లేదని ఈ భూమికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని కావాలని ఈ భూమిని లాక్కోవడానికి కొంతమంది రాజకీయంగా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని అసలైన పట్టాదారులను మేమని హైకోర్టులో కూడా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని ఎరువ శశికాంత్ రెడ్డి తెలిపారు.



## యూనిక్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

**మర్రిగూడ, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామంలో యూనిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాలనీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. భక్తుల జయ జయ ధ్వానాలతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. యూనిక్ యూత్ సభ్యులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలోయూనిక్యూత్సభ్యులు,కాలనీభక్తులు పాల్గొన్నారు.

## గణపతి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**చిట్యాల, సెప్టెంబర్ 15(జనం సాక్షి):**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు, విఘ్నాలు తొలగించే వినాయకుడి ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుడిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్య క్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు,కోనేటి ఎల్లయ్య,కుక్కల మోహన్,జర్రిపోతుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కంభంపాటి సతీష్,కోసనం అశోక్,రేమిడల నరసింహ, రుద్రవరం లింగస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గోదాములను సద్వినియోగం చేసుకోవాలి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 15( జనంసాక్షి):**
రైతులకు ప్రభుత్వ గోదాము సద్వినియోగం చేసుకోవాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్మెంట్ (ఐసీఎం) ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్యామ్ కూమార్ రైతులకు సూచించారు. నేరేడుచర్ల సొసైటీ నందు రైతులకు , వ్యాపారస్తులకు అభివృద్ధి సాధికారక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించిన పంట ఉత్పత్తులకు మార్కెట్ లో గిట్టుబాటు ధర లేకపోతే ప్రభుత్వ గోదాముల్లో తమ పంట ఉత్పత్తులను నిల్వ చేసుకుని తగిన ధర లభించినప్పుడే తమ పంట ఉత్పత్తులను విక్రయించుకుని మద్దతు ధర పొందవచ్చన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పంటలను పంటలను పండిస్తే బహిరంగ మార్కెట్ లో గిట్టుబాటు ధర లభించక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ గోదాములు ఉన్న విషయం కొందరు రైతులకు తెలియకపోవడం శోచనీయమన్నారు రైతులు పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చించి ప్రభుత్వ గోదాములను నిర్మించిందన్నారు ప్రభుత్వ గోదాముల్లో తమ పంట ఉత్పత్తులను రైతులు నిల్వ చేసుకుంటే ఒక్కో బస్తాకు నెలకు నామినల్ రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. సదస్సులో అసిస్టెంట్ రిజిస్టర్ జె.కమల, కో




ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ జి. సతీష్ సంఘ చైర్మన్ కొప్పుల రాంరెడ్డి, సంఘ డైరెక్టర్లు టి. సురేష్ రెడ్డి, డి. శంకరాచారి, ఎన్. వెంకట్ రెడ్డి, కె. శేఖర్ రెడ్డి , సంఘ సీఈఓ డి. శ్రీనివాస్, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ స్పందించారు.. కరెంట్ ఏఈ మాత్రం మౌనం!

## రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన.. విద్యుత్ శాఖ వైఖరిపై విమర్శలు

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
కుక్కడం - గంధ్రవాణిగూడెం సరిహద్దు చెరువు నుండి అక్రమంగా నీటిని తోడేస్తున్న ఉదంతంపై జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా యంత్రాంగంలో చలనం వచ్చింది వార్తకు తక్షణమే స్పందించిన రెవెన్యూ మరియు ఇరిగేషన్ (సాగునీటి) శాఖల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు చర్యలు ముమ్మరం చేశారు. నీటి అక్రమ తరలింపును అరికట్టేందుకు, దెబ్బతిన్న రహదారిని పరిశీలించేందుకు ఆయా శాఖల అధికారులు రంగంలోకి దిగడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

**అన్ని శాఖలు స్పందించినా విద్యుత్ శాఖ మాత్రం మౌనం!**
ఒకవైపు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి రంగంలోకి దిగితే, ఈ దందాకు అసలు కీలక ఆధారమైన విద్యుత్ శాఖ (టీజీడీసీఎల్) అధికారులు మాత్రం ఏమాత్రం పట్టనట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి చెరువులో ఏకంగా 15 నుండి 20 విద్యుత్ మోటార్లు అమర్చి, కిలోమీటర్ల మేర లైన్లు లాగి నీటిని తోడేస్తుంటే విద్యుత్ అధికారులు ఉలకక పలకక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది కరెంట్ కట్ చేస్తే నీటి తోడుకం నిమిషాల్లో ఆగిపోతుందని తెలిసినా, విద్యుత్ శాఖ కనీసం పట్టించుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి






**ఫోన్ చేసినా స్పందించని కరెంట్ ఏఈ!**
ఈ అక్రమ విద్యుత్ వినియోగం, విద్యుత్ చౌర్యం మరియు ముడుపుల ఆరోపణలపై వివరణ కోరడానికి స్థానిక విద్యుత్ ఏఈ కి ఫోన్ చేయగా ఆయన స్పందించకపోవడం, ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం బాధ్యతగల ప్రభుత్వ అధికారిగా ఉండి, వివరణ ఇవ్వాల్సిన బాధ్యత నుండి ఏఈ ఇలా ముఖం చాటేయడం పట్ల గ్రామస్తులు మండిపడుతున్నారు ఫోన్ ఎత్తకపోవడమే విద్యుత్ అధికారుల ప్రమేయానికి స్పష్టమైన ఆధారమని ఆరోపిస్తున్నారు

**ఉన్నతాధికారులు విచారణ జరపాలి!**
ఇతర శాఖల అధికారులు స్పందిస్తున్నా, విద్యుత్ శాఖ మాత్రం అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నట్లు వ్యవహరించడం సరైంది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఫోన్ ఎత్తకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఏఈ తీరుపై విచారణ జరపాలని, చెరువు వద్ద ఉన్న అక్రమ కనెక్షన్లను వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# అగ్రిమెంట్ ఉన్నా.. షాపులు ఖాళీ చేయాల్సిందేనా?"

## బస్టాండ్ షాపుల వ్యాపారులపై ఖాళీ కత్తి!

## డిపాజిట్ కట్టి.. కిరాయి చెల్లించినా ఇదేం న్యాయం అంటూ ఆవేదన

**కోదాడ,( జనంసాక్షి):**
ఏళ్ల తరబడి బస్టాండ్ ముందు షాపులు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న తమను అకస్మాత్తుగా షాపులు ఖాళీ చేయాలని చెప్పడం ఎంతవరకు న్యాయమని వ్యాపారులు ప్రశ్నించారు. గత 15 సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలోవ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ప్రస్తుతం తమ జీవనోపాధిని దెబ్బతీసేలా షాపులు ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహానికి వ్యాపారులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తాము ఐదేళ్ల కాలానికి అగ్రిమెంట్ చేసుకున్నామని, అందులో భాగంగా ఎనిమిది నెలల డిపాజిట్ సైతం చెల్లించామని తెలిపారు. అంతేకాకుండా ఈ నెలకు సంబంధించిన కిరాయి కూడా చెల్లించినట్లు చెప్పారు. అగ్రిమెంట్ అమల్లో ఉండగానే ఒక్కసారిగా షాపులు ఖాళీ చేయాలని చెప్పడం తమను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.

**అగ్రిమెంట్ ఉండగా ఎలా ఖాళీ చేయిస్తారు?**
ఏళ్లుగా అదే షాపులను నమ్ముకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఒక్కసారిగా ఖాళీ చేయిస్తే తమ కుటుంబాల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. షాపుల కోసం పెట్టుబడులు పెట్టామని, డిపాజిట్లు చెల్లించామని, వ్యాపారానికి అవసరమైన సామగ్రి ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు సమాచారం లేకుండా షాపులు ఖాళీ చేయాలని చెప్పడం వల్ల తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. 15 సంవత్సరాలుగా ఈ షాపులపైనే



ఆధారపడి జీవిస్తున్న తమకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఖాళీ చేయిస్తే కుటుంబాలతో రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను అధికారులు, సంబంధిత యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి అగ్రిమెంట్ గడువు పూర్తయ్యే వరకు వ్యాపారాలు కొనసాగించేలా అవకాశం కల్పించాలని కోరారు. న్యాయబద్ధంగా తమకు రావాల్సిన హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉపేందర్, జానీ, రవికుమార్, ప్రవీణ్, లక్ష్మయ్య, అహ్మద్, మల్సూర్, దేవా రెహమాన్, నరసింహారావు, మంచ రామ్, పాన్‌షాప్ ముత్తయ్య, బాస్మియా, శ్రీను తదితర వ్యాపారులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

### మిర్యాలగూడ డిఎస్పి రవి



**హాలియా సెప్టెంబర్ 15 జనంసాక్షి**
హాలియా మున్సిపాలిటీ ఐదో వార్డు సాయి ప్రతాప్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మిర్యాలగూడ డీఎస్పీ రవి, హాలియా సీఐ ఎస్. రాఘవరావు, ఎస్సై బండి సాయి ప్రశాంత్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం డిఎస్పి, సిఐ,ఎస్ఐ లను పుచ్చకాయల రమణారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గణేష్ మండపం నిర్వాహకులు పుచ్చకాయల రమణారెడ్డి, అంబటి మల్లికార్జున్‌రెడ్డి, జైపాల్ రెడ్డి తో పాటు పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

మంగళవారంజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గం గిరిజన నాయకులతో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో ఈనెల 17న అన్ని తండాల్లో జరుపుకునే సంబురాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రాజ్యాధికారం కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు.గిరిజనులకు రిజర్వేషన్ 6 నుంచి 10శాతంకు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు.అందుకు 2022 లోనే కెసిఆర్ శ్రీకారం చుట్టిన సెప్టెంబర్ 17 గిరిజనులకు పండుగ రోజు అని పేర్కొన్నారు.ఆ రోజున అన్ని తండాలో సంబరాలు అంబరాన్నంటాలని అన్నారు.ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన గిరిజన గురుకులాలు కండ్లముందే కనబడుతున్నాయని తెలిపారు.గిరిజనుల అభివృద్ధి, ఎస్టీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కు చట్టబద్ధత కల్పించిన ఘనత కూడా కెసిఆర్ దేనని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో మభ్యపెట్టి గిరిజనులను మోసం చేసిందన్నారు.గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన కెసిఆర్ రుణం తీర్చుకునేందుకు అంతా సిద్ధం కావాలని,ఈ నెల 17న అన్ని తండాల్లో సంబరాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## రామగిరి నుండి మూసి ఒడ్డు తండా కు సరైన రోడ్డు వ్యవస్థ లేదు

### -హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులుపిల్లుట్ల రఘు..

**నేరేడుచర్ల సెప్టెంబర్ 15(జనంసాక్షి):**
మండలం మూసి ఒడ్డు తండాలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు, నేరేడుచర్ల మండలంలోని వివిద గ్రామ పంచాయతీలలో పులగంబండ తండా, చిల్లేపల్లి ,చింతకుంట్ల, బూరుగుల తండా ,ముకుందాపురం, దాసారం, పెంచికల్ దిన్నె, నేరేడుచర్ల పట్టణంలో ఉన్నటువంటి వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ 6 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రి గా పని చేసి ప్రగల్బాలు పలికె మంత్రి , నియోజకవర్గంలో ఉన్న రామగిరి నుండి మూసి ఒడ్డు సింగారం కు సరైన రోడ్ వ్యవస్థ లేదని అదేవిదంగా జాబ్ మేళా నిర్వహిస్తూ యువతకు దొంగ మాటలు చెప్పి కాలం వెల్లదిస్తున్న మంత్రి హుజుర్నగర్ నియోజకవర్గం లో ఉన్న సిమెంట్ ఇండస్ట్రీ లకు ఎందుకు లోకల్ నిరుద్యోగ యువతకు జాబ్ అవకాశం కల్పించరు దీనికి సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కోనతం లచ్చిరెడ్డి బిఆర్ఎస్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా శ్రీను నాయక్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు పంగ శ్రీను, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు న్యాయవాది నగేష్ రాథోడ్ ,శివారెడ్డి, గుమ్మడివెల్లి వెంకన్న, జంపాల వెంకన్న దాసారం సర్పంచ్ వీరారెడ్డి, పెంచికల్ దిన్న సర్పంచ్ సోములు, యుత్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్

- మతోన్మాదల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి
- కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్

భువనగిరి, సెప్టెంబర్ 15(జనంసాక్షి, ప్రతినిధి)
భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ప్రచారం చేస్తు న్నారని, చరిత్రను వక్రీకరిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ విమర్శించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి స్ఫూర్తితో మతోన్మాదల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి పిలుపు నిచ్చారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని తిరందాసు గోపి గ్రంథాలయంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి 2వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం "తెలంగాణ విలీనం, వాస్తవాలు – వక్రీకరణలు " అనే అంశంపై " సెమినార్ " రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారు చేసిన కృషి మరువ లేనిదన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాడారని తెలిపారు. పార్లమెంటరీ స్థాయిలో కూడా నిరంతరం పేద ప్రజల సమస్యల పైన, కార్మికుల సమస్యలపైన తమ వాణి బిని వినిపించారని లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం కూడా బలమైన గొంతుకగా నిలిచారని తెలిపారు. దేశంలో మతోన్మాద విభజన రాజకీయాలను తెచ్చేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపించింది కమ్యూనిస్టులేనని, వెట్టి చాకిరీ, దోపిడీ, పీడన, హత్యలు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి, గడీలను కూల్చి దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్రను ప్రజల నుంచి దాచలేరని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ?ముస్లింల మధ్య ఘర్షణగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనని అన్నారు. నిజాం నిరంకుశ పాలనతో పాటు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాన్ని మతపరమైన కోణంలోకి నెట్టడం ద్వారా బీజేపీ?ఆర్ఎస్ఎస్ ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. చరిత్రను మతోన్మాద రాజకీయాలకు ఉపయోగించుకోవాలనే బీజేపీ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రజలకు వివరించేందుకు ఈ నెల 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా పోరాట కేంద్రాలలో ఊరేగింపులు, సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జహంగీర్ పిలుపునిచ్చారు.
ఈ సదస్సులో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవిడే సురేష్ , బుర్రు అనిల్ కుమార్ , సీపీఎం భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి, మండల పట్టణ కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, మోటె ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఆర్డీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ
# ముందుకు సాగుతాం

**సూర్యాపేట(జనంసాక్షి):**
మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ఎస్.సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఆర్డీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంచీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి ఆర్డీఆర్ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఆర్డీఆర్ చూపిన ప్రజాసేవా మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ 2026 - రైతులకు శిక్షణ కార్యక్రమం



**చిట్యాల, సెప్టెంబర్ 15(జనంసాక్షి):**
చిట్యాల మండలం గుండ్రంపల్లి రైతు వేదిక లో సహజ వ్యవసాయం చేస్తున్న రైతులకు కిట్స్ లేదా బ్యాగులు ఇవ్వడం జరిగింది.. ఈ బ్యాగులో ప్రతి రైతుకు సహజ వ్యవసాయం చేసే విధానాన్ని వివరించే బుక్లెట్, క్యాలెండర్, ఐడి కార్డ్, పెన్ను మరియు నోట్బుక్ అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం రైతులు రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు బాగా తగ్గించి సహజ పద్ధతులలో వ్యవసాయం చేసి నాణ్యమైన కలుషితం లేని ఆహార పదార్థాలను ప్రజలకు అందించడం అని తెలియజేయడం జరిగింది.. గుండ్రంపల్లి లోని పలు రైతులు ఈ పథకం కింద సహజ వ్యవసాయాన్ని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడడం జరిగింది.. ఈ మిషన్ కింద రైతులకు ప్రభుత్వం నుంచి పలు ప్రోత్సాహకాలు ఉంటాయని తెలియజేయడం జరిగింది.. రైతులు సహజ పద్ధతిలో పండించిన పంటలకు సర్టిఫికేషన్ కూడా ఏర్పాటు చేసి మంచి మార్కెటింగ్ లభ్యమయ్యేటట్లుగా చేస్తామని వ్యవసాయ అధికారి తెలియజేయడం జరిగింది.. చిట్యాల మండలంలోని మిగతా రైతులంతా కూడా ఈ సహజ వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవడానికి తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఇంకా గుండ్రంపల్లి ఏ ఈ ఓ నవీన్ రెడ్డి , సహజ వ్యవసాయానికి రిసోర్స్ పర్సన్ గా పని చేస్తున్న మంగమ్మ మరియు గోపగోని కవిత, రవితేజ, కోటేశ్వరరావు బొడిగ సైదులు, గోపగాని లింగస్వామి, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, దోర్నాల లింగయ్య, మందుల అనిత, గోపగోని రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగం మరువలేనిది**
**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలు మరువలేనివని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం తుంగతుర్తి మండలం వెంపటి, అన్నారం గ్రామాల్లో సాయుధ పోరాట యోధులు దాయం రాజిరెడ్డి, దొంగరి ముత్తిలింగం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి, పేదల హక్కుల కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో దాయం రాజిరెడ్డి, దొంగరి ముత్తిలింగం పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండలాల్లో సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, ఆనాటి పోరాట యోధుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో దాయం రాజిరెడ్డి మనవరాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఎల్లెల యాదగిరి, బూర వెంకటేశ్వర్లు, నందూరి కర్ణకుమారి, రాజారాం, వెంపటి సర్పంచ్ తప్పెట్ల ఎల్లయ్య, ఎనగందుల విష్ణుమూర్తి, గుండ గాని నరసయ్య, కొండగడుపుల ముత్తయ్య,ఎడవల్లి శ్రీకాంత్, పాల్వాయి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం

## క్రీడా స్ఫూర్తితో గెలుపోటములను స్వీకరించాలి..





**చింతపల్లి, సెప్టెంబర్ 15(జనంసాక్షి)**
చింతపల్లి మండలం గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) 70వ మండల స్థాయి క్రీడోత్సవాలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, గడియ గౌరారం సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్రావు, ఉపసర్పంచ్ ఆదిరాల కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా చదువుల తల్లి సరస్వతీదేవికి పుష్పాంజలి ఘటించి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడోత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ క్రీడా పోటీలను ప్రారంభించారు. మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు కబడ్డీ, కోకో, వాలీబాల్ తదితర క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల క్రీడా వికాసానికి సహకరిస్తున్న దాతలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల్లో మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని గెలుపోటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పద్మావారి, కృష్ణమ్మ, పీఈటీలు సౌజన్య చంద్రయ్య, పద్మ, తస్లీమ్, రవి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

## జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**తుంగతుర్తి సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**



మండల కేంద్రంలోని జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చు కోవాలన్నారు. కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, పులుసు వెంకటనారాయణ, గోపగాని శ్రీను, కోల నరేందర్, దుర్గయ్య, నందన్, యాకన్న, వెంకన్న, వంశీ, రాంబాబు, నాగరాజు, వహీద్, శ్రీనివాస్, గణేష్, వెంకటేష్, నాగమల్లు, లతీఫ్, సాయికృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

## మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే గిరిజన డిక్లరేషన్ను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం మోసం చేశారని మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు, మంగళవారం గిరిజన నాయకులతో కలిసి చేవెళ్లలో మూడు సంవత్సరాల క్రితం ప్రకటించిన గిరిజన డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ మెయిన్ రోడ్ పై గిరిజన నాయకులతో కలిసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే గిరిజనులకు 12 రకాల హామీలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు, గిరిజన సంక్షేమం కోసం ప్రకటించిన ప్రత్యేక కార్పొరేషన్లకు తగిన నిధులు విడుదల చేయాలని, అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, గిరిజన విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు ఇవ్వాలని అన్నారు గిరిజనుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ గిరిజన మాజీ సర్పంచ్ లు. యాకు నాయక్, రాములు నాయక్ విరోజీనాయక్. శంకర్ నాయక్, పూన్య నాయక్, నాయకులు దశరధానాయక్, పూర్య నాయక్, నాగునాయక్. వీరునాయక్. బూక్య ధర్మ, బూక్య రవి, పులాని గోపాల్ బూక్య శ్రీను , బిఆర్ఎస్ మండల నాయకులు గుండగాని దుర్గయ్య, మాల్యాలరాములు, గోపగాని రమేష్, గాజుల యాదగిరి ,గోపగాని వెంకన్న, తడకమళ్ల రవి, మల్లిఖార్జున్, మధు, తదితరులు పాల్గొన్నారు

## వృద్ధురాలిపై కన్నకొడుకు కనికరంలేని తనం అధికారుల తక్షణ స్పందన: డి.ఎస్.పి రవి

**మాడుగులపల్లి సెప్టెంబర్ 15 (జనం సాక్షి):**



మాడుగులపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు నెమలి రామనర్సమ్మ (భర్త దివంగత గోపాల్ రెడ్డి) పట్ల ఆమె పెద్ద కొడుకు, కోడలు దారుణంగా వ్యవహరించారు తల్లికి అన్నం పెట్టకుండా, తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేయడంతో పాటు ఇంట్లోంచి వెళ్లగొట్టారు బాధితురాలి కథనం ప్రకారం పెద్ద కొడుకు లింగారెడ్డి, ఆయన భార్య యాదమ్మలు తన వద్ద ఉన్న బంగారం, 30 వేల రూపాయల నగదు లాక్కుని, కొట్టి బలవంతంగా ఇంటి నుండి బయటకు పంపించివేశారు దీంతో న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు జిల్లా పాలనాధికారి (కలెక్టర్), జిల్లా పోలీస్ ప్రధానాధికారి (ఎస్పీ) లకు ఫిర్యాదు చేసింది.

**పోలీస్, రెవెన్యూ అధికారుల భరోసా**

బాధితురాలి పరిస్థితిపై స్పందించిన మిర్యాలగూడ ఉప పోలీస్ సూపరింటెండెంట్ (డీఎస్పీ) రవి స్వయంగా నారాయణపురం గ్రామానికి వెళ్లారు వృద్ధురాలితో మాట్లాడి ఆమె సమస్యలను సావధానంగా విన్నారు ఆమెకు అత్యవసర సహాయంగా 25 కేజీల బియ్యం, పండ్లను అందజేశారు పెద్ద కొడుకు లింగారెడ్డితో పాటు రెండో కొడుకు యాదగిరి రెడ్డిలను వెంటనే పిలిపించి మాట్లాడాలని మాడుగులపల్లి (ఎస్.ఐ) సురేష్ యాదవ్ ను డీఎస్పీ ఆదేశించారు చట్టపరమైన చర్యలకు ఆదేశం
జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారి నాగిరెడ్డి కూడా వృద్ధురాలితో మాట్లాడారు ఇద్దరు కొడుకులను పిలిపించి విచారణ జరుపుతామని, ఒకవేళ వారు స్పందించకపోతే తల్లిదండ్రుల సంక్షేమ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కెసిఆర్ పాలన గిరిజనులకు స్వర్ణ యుగం

## సాగర్ మాజీ ఎమ్మెల్యే నోములు భగత్



**హాలియా సెప్టెంబర్ 15 జనంసాక్షి :**
కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన గిరిజనులకు నిజమైన స్వర్ణయుగంగా నిలిచిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. హాలియాలోని తన నివాసంలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ అన్నారు మంగళవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ., గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం చేపట్టిన కీలక నిర్ణయాలను గుర్తుచేశారు. 2022 సెప్టెంబర్ 17న గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ జారీ చేసిన జీవోకు నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గిరిజన తండాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని నిర్ణయించారు.

**గిరిజనులకు జరిగిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు:**
గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేమైదాన ప్రాంతంలో గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్దేగిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కెసిఆర్దేగిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతోపాటు హైదరాబాద్ మరియు హాలియాలో గిరిజన భవన్ ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేకాంగ్రెస్ ప్రభుత్వంపై గిరిజన నేతల ఆరోపణలుప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని సమావేశంలో ఎత్తిచూపారు. ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గిరిజనులను నమ్మించి మోసగించిందని, గిరిజన, ఎరుకల,3
ఆదివాసి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నమ్మి గిరిజనులు పూర్తిగా నష్టపోయారని నేతలు ఆరోపించారు.

**తిరుమలగిరి సాగర్ మండలం భూముల వివాదంపై స్పందన**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తిరుమలగిరి సాగర్ మండలంలో భూముల రీ సర్వే సందర్భంగా 14,000 ఎకరాలను రీ సర్వే చేస్తే 10,000 ఎకరాలకు మాత్రమే ల్యాండ్ ఉందని, మిగిలిన 4,000 ఎకరాల భూమి దొరలకు సంబంధించినదని మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని నేతలు అన్నారు. తిరుమలగిరి సాగర్ మండలంలో నూటికి 80% మంది ప్రజలు గిరిజనులే ఉన్నారని, ఈ మండలంలో ఏ గ్రామంలో కూడా దొరలు లేరని, కానీ రెవెన్యూ శాఖ మంత్రి తిరుమలగిరి సాగర్ మండలంలో దొరల భూములు ఉన్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందని నోముల భగత్ కుమార్ విమర్శించారు. ఈ విషయమై నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ పార్టీతోనే గిరిజన అభివృద్ధి**
"బీఆర్ఎస్ పార్టీతోనే గిరిజన అభివృద్ధి సాధ్యం" అని నొక్కిచెప్పిన నేతలు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గిరిజనులకు జరిగిన మేలును వివరిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిక్ష నాయక్ బాబురావు నాయక్ కూరాకుల వెంకటేశ్వర్లు నియోజకవర్గ గిరిజన నేతలు తదితరులు పాల్గొన్నారు



# మాజీ మంత్రి ఆర్డీఆర్ ఆశయ సాధనకు కృషి

**సూర్యాపేట (జనంసాక్షి):**
తన రాజకీయ గురువు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలోటీషర్ట్ లపై జోహార్ దామన్న ముద్రించిన టీ షర్టులను ధరించి మాజీ మంత్రి ఆర్డీఆర్ పై అభిమానాన్ని చాటుకన్నారు. అనంతరం సూర్యాపేట లయన్స్ క్లబ్ సహకారంతో అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుచు తన తండ్రి దామన్న ఈ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ,దామన్న ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సంకరమద్ది శ్రావ్య రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తోట శ్యామ్ ప్రసాద్,కరుణాకర్ రెడ్డి,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమాసతీష్,త్రివేణి హరి, నాయకులు ఇస్రర్ అహ్మద్,పగిళ్ల మల్లారెడ్డి,షాదం దామోదర్ రెడ్డి మన్సూర్ భాయ్ ,బద్దం రాజిరెడ్డి,బద్దం మధుకర్ రెడ్డి,కక్కిరేణి అంజయ్య కక్కిరేణి ప్రసాద్, నీడ్స్ సాజీద్, గడ్డం వెంకన్న, నాగేల్లి అరుణ్, రాచకొండ శ్రీనివాస్ ,కొండ సంతోష్, కొండపల్లి లక్ష్మారెడ్డి, యాద కిరణ్, మిర్యాల సుధాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, సత్యం,రమేష్, కృష్ణారెడ్డి, నాగు నాయక్, రమణ, సతీష్, హరిప్రసాద్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్రికల్లో కథనాలు వచ్చినా మారని తీరు

# ప్రాణాలు పోయాక స్పందిస్తారా?

**మాడుగులపల్లిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై నిరసన జ్వాలలు**

**గుంజపైనే వేలాడుతున్న కరెంటు వైర్లు లంచం మత్తులో అధికారులు**

**మాడుగులపల్లి సెప్టెంబర్ 15 (జనంసాక్షి ):**
పత్రికల్లో వార్తలు వచ్చినా, ప్రజా విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నా మాడుగులపల్లి విద్యుత్ అధికారుల కుంభకర్ణ నిద్ర వదలడం లేదు మండల కేంద్రంలో రెండేళ్ల క్రితం నాటిన కరెంటు స్తంభానికి ఇప్పటికీ కనెక్షన్ ఇవ్వకపోవడం, ప్రమాదకరంగా గుంజపై వైర్లు వేసి వదిలేయడంపై కథనాలు ప్రచురితమైనా స్థానిక కరెంటు అధికారులు లో చలనం రాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వార్తలు వచ్చినా అధికారులకు పట్టింపు లేదా? రేపు ఏదైనా ప్రాణనష్టం జరిగితే దానికి విద్యుత్ ఏఈ బాధ్యత వహిస్తారా? అని స్థానికులు నిలదీస్తున్నారు రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్న స్తంభానికి లైన్ కలపమంటే లంచాలు డిమాండ్ చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడుతున్నారు గుంజపై వేలాడుతున్న వైర్ల వల్ల ప్రమాదం ముంచుకొస్తున్నా పసిగట్టలేని స్థితిలో అధికారులు ఉండటం శోచనీయం ప్రజా సమస్యలను, వార్తా కథనాలను సైతం బేఖాతరు చేస్తున్న సదరు అధికారి తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి వెంటనే కొత్త స్తంభానికి విద్యుత్ లైన్ అనుసంధానం చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఈ పై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడికి దిగుతామని మాడుగులపల్లి ప్రజలు హెచ్చరిస్తున్నారు.






# చింతగూడెంలో 'యశోద' వైద్య సేవల జాతర!

## సర్పంచ్ గంగలీ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు




**గుర్రంపోడు సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే సంకల్పంతో గుర్రంపోడు మండలం చింతగూడెం (శాభాజీపురం) గ్రామంలో యశోద హాస్పిటల్స్, మలక్‌పేట ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, చింతగూడెం గ్రామ సర్పంచ్.గంగలి కృష్ణ యాదవ్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డా. జి. జయశ్రీ (జనరల్ ఫిజీషియన్), డా. అనుశ్రీ (కంటి వైద్య నిపుణులు) పాల్గొని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వైద్య శిబిరానికి గ్రామంలోని వృద్ధులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే గ్రామస్తులు బారులు తీరి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 200 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంగలి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. "పట్టణాల్లో లభించే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను పల్లె ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో యశోద హాస్పిటల్స్ యాజమాన్యంతో మాట్లాడి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. గ్రామ ప్రజల నుంచి వచ్చిన స్పందన ఎంతో సంతోషాన్ని కలిగించింది. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యశోద హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ఘనంగా విఘ్నేశ్వర పూజలు



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజూర్ నగర్ పట్టణంలోని 14వ వార్డులో విఘ్నేశ్వర పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం లక్కవరం రోడ్డులోని ఆర్. డి గణపతి యూత్, శ్రీ ఏకదంతా యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రెండో రోజు మంగళవారం కూడా స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామి వారి వద్ద పీటల మీద దంపతులు కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన ప్రసాదం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి గణపతి యూత్ సభ్యులు, శ్రీ ఏకదంతా యూత్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు డిజిటల్ క్రాఫ్ సర్వే కు సహకరించాలి: ఏవో సైదా నాయక్

నూతనకల్ సెప్టెంబర్ 15(జనంసాక్షి)



మండలం వ్యాప్తంగా జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను మండల వ్యవసాయాధికారి ధరావత్ సైదా నాయక్ మంగళవారం పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనకల్ గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తున్న మహేష్ తో కలిసి కొన్ని క్షేత్రాలను పరిశీలించారు. డిజిటల్ క్రాప్ సర్వే ను పారదర్శకంగా,ఖచ్చితంగా నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించబడుతున్నందున, రైతు సోదరులు సహకరించి తమ పొలాల్లో సాగు చేస్తున్న పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా,ప్రభుత్వం ప్రకటించిన సన్న వరి రకాలలో సన్న వరి సాగు చేసిన రైతులు ?500 బోనస్ పొందేందుకు తమ పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే లో సక్రమంగా నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు.

# చింతగూడెంలో 'యశోద' వైద్య సేవల జాతర!

## సర్పంచ్ గంగలీ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

**గుర్రంపోడు సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే సంకల్పంతో గుర్రంపోడు మండలం చింతగూడెం (శాభాజీపురం) గ్రామంలో యశోద హాస్పిటల్స్, మలక్‌పేట ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, చింతగూడెం గ్రామ సర్పంచ్.గంగలి కృష్ణ యాదవ్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది.
శిబిరంలో యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డా. జి. జయశ్రీ (జనరల్ ఫిజీషియన్), డా. అనుశ్రీ (కంటి వైద్య నిపుణులు) పాల్గొని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.వైద్య శిబిరానికి గ్రామంలోని వృద్ధులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే గ్రామస్తులు బారులు తీరి వైద్య పరీక్షలు చేయించు కున్నారు. మొత్తం 200 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వి నియోగం చేసుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు.ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంగలి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. "పట్టణాల్లో లభించే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను పల్లె ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలనే



ఉద్దేశంతో యశోద హాస్పిటల్స్ యాజమాన్యంతో మాట్లాడి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. గ్రామ ప్రజల నుంచి వచ్చిన స్పందన ఎంతో సంతోషాన్ని కలిగించింది. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యశోద హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**ఆత్మకూర్ (ఎం), సెప్టెంబర్ (15) జనం సాక్షి**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ కార్యాలయాల్లోనూ వేడుకలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోరిపల్లి మల్లారెడ్డి, కోరే లక్ష్మణ్, బొబ్బలి ఇంద్రారెడ్డి, మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు×.

# నల్లగొండలో అఖిల భారత 36వ రైతు సంఘం మహాసభలు

## మహాసభలను జయప్రదం చేయాలని మర్రిగూడలో విస్తృత ప్రచారం

**మర్రిగూడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
వీర తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత 36వ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మర్రిగూడ మండల కేంద్రంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.



మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం, సీహెచ్‌సీ, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌తో పాటు రైతులు, కార్మికులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ.. నవంబర్ 15న నల్లగొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు మండలం నుంచి రైతులు, కార్మికులు, మేధావులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జాతీయ మహాసభలకు వివిధ రాష్ట్రాల నుంచి రైతు సంఘం నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు హాజరై దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. నవంబర్ 17న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న భారత్?అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, విద్యుత్ సంస్కరణ బిల్లు వ్యవసాయ రంగానికి, రైతాంగానికి నష్టదాయకంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై వారిని ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని తెలిపారు. గతంలో ఢిల్లీ కేంద్రంగా రైతులు సాగించిన దీర్ఘకాలిక పోరాటాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య, సల్ఫోజ్ రామలింగచారి, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, దామెర లక్ష్మి, ఏరుకొండ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ కాలువ రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలి

## - ములకలపల్లి రాములు డిమాండ్

**మునగాల, సెప్టెంబర్ 15(జనంసాక్షి):**
మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామ ఆర్ అండ్ బి రోడ్డు నుండి లిఫ్ట్ కాల్వకట్ట రోడ్డు మీదుగా చెట్ల ముకుందపురం వరకు ఉన్న కాలువకట్ట రోడ్డును మరమ్మతులు చేసి వెంటనే బీటీ రోడ్డు నిర్మించాలని మండల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రైతులతో కలిసి అట్టి రోడ్డును పరిశీలించిన అనంతరం రాములు మాట్లాడుతూ, ఐదు దశాబ్దాల పూర్వం నుండి కొక్కిరేణి నుండి పెన్ పహాడ్ మండలం చెట్ల ముకుందపురం వెళ్లేందుకు రెండు కిలోమీటర్ల రోడ్డుపై కోనాయిగూడెం, చిన్నసీతారాంతండా, పెద్ద సీతారాం తండా గ్రామాలకు చెందిన ప్రజలకు రైతులకు విద్యార్థులకు నిరంతరం రహదారిగా ఉండేది అన్నారు. గత 50 సంవత్సరాల నుండి అదే రోడ్డుపై ఈ నాలుగు గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఒకపక్క వర్షాలు మరోపక్క లిఫ్ట్ ఇరిగేషన్లో వాటర్ వల్ల అప్పుడప్పుడు కాల్వకు గండ్లు పడి ఎడ్లబండ్లకు ట్రాక్టర్లకు ప్రయాణికులకు తీవ్ర అంతరాయం జరుగుతుందని ఆయన అన్నారు. రెండు మండలాలకు రెండు కిలోమీటర్ల పొడవులో ఉన్న కొక్కిరేణి రెవిన్యూ పరిధిలోగల రోడ్డును పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వారు టేకప్ చేసి, తక్షణమే కాల్వ కట్టను ఫార్మేషన్ చేసి బీటీ రోడ్డుగా నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలందరికీ రాకపోకలతో పాటు ఈ ప్రాంత రైతులందరూ కూడా ధాన్యాన్ని సూర్యాపేట మార్కెట్ కు తరలించేందుకు ప్రధాన రహదారిగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఇట్టి



రోడ్డును బీటీ రోడ్డు నిర్మాణం చేస్తే శాశ్వతంగా మూడు మండలాలకు చెందిన ఐదు గ్రామాల ప్రజలకు రైతులకు విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. వెంటనే స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, జిల్లా కలెక్టర్ స్పందించి తక్కువ బడ్జెట్ తో ఎక్కువ గ్రామాల ప్రజల ప్రయాణానికి ప్రయోజనకరంగా ఉండే ఈ రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని రాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ నందిగామ సైదులు, నందిగామ చిన్న రాములు, వాస వెంకన్న, మిర్యాల మంగయ్య, సింగం జానయ్య, కొండమీది శ్రీను, ఉప్పల వెంకటయ్య, సింగం కోటేష్, ధరావత్ నగేష్, వట్టేపు చిన్న సైదులు, సింగం రమేష్, రెండు గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దొండపాడు గ్రామంలో ఉచిత శిక్షణ స్పోర్ట్స్ క్యాంప్

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలో ఉచిత శిక్షణ స్పోర్ట్స్ క్యాంప్ సోమవారం ప్రారంభించడం జరిగింది.ఈ స్పోర్ట్స్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల పిల్లలో ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయిలో వివిధ విభాగాలలో ఆటల పోటీలకు సన్నద్ధం చేయటం,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మరియు సహకరించిన దాతలు దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,రేలా జగన్మోహన్ రెడ్డి, మెట్టు వెంకటరామిరెడ్డి,దొంగల వీరబాబు, బడుగుల శ్రీను మరియు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఉచిత శిక్షణ స్పోర్ట్స్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.

# బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
దేశవ్యాప్తంగా చేపట్టనున్న కులగణనలో బీసీలకు న్యాయం జరిగేలా శాస్త్రీయ పద్ధతిలో బీసీ కులగణన నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా



కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.కులగణనలో ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేసి, ప్రతి కులానికి యూనిక్ కోడ్ ఇవ్వడంతో పాటు ఓబీసీ కుటుంబాలను సమగ్రంగా లెక్కించాలని కోరారు.బీసీల జనాభాకు అనుగుణంగా హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం దక్కాలంటే సమగ్ర కులగణన అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొంపల్లి ప్రశాంత్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మోదాల విజయ్ యాదవ్, నరేష్, నవీన్,నాగార్జున, హరీష్, మహేష్, చందు, శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

# వినాయకుల విగ్రహాలు ఆన్లైన్ చేయడం తప్పనిసరి..

## ఎస్ఐకే రాజీవ్ రెడ్డి

**కనగల్లు, సెప్టెంబర్ 15(జనం సాక్షి)**
వినాయక నవరాత్రులలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామాలలోని ప్రతి వీధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల ను ఉత్సాహ కమిటీ నిర్వాహకులు ఆన్లైన్ చేసుకోవడం తప్పనిసరని ఎస్సై కే రాజీవ్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం ఆన్లైన్



ప్రక్రియ ను పరిశీలించి ఎస్సై మాట్లాడుతూ విగ్రహాల వద్ద డీజేలు కానీ, పెద్దపెద్ద శబ్దాలతో వినిపించే బాక్సులు కానీ ఉపయోగించరాదని ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరించినట్లయితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విగ్రహాల వద్ద రాత్రి 10గంటల వరకే సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే భక్తి తో కూడిన పాటలు నిర్వహించుకోవాలని ప్రజల మనోభావాలకు భంగం కలిగే పాటలు పెట్టరాదనిగుర్తు చేశారు. ప్రతి విగ్రహం పై నిఘ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# జాబ్ మేళా కాదు.. బూటకపూ మేళా

## కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..



**కోదాడ,( జనంసాక్షి):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యేపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే 19వ తేదీన'జాబ్ మేళా' అనే బూటకపు నాటకానికి తెరతీశారని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కోదాడలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై ధ్వజమెత్తారు. జాబ్ మేళాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే జాబ్ మేళాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ మోసాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా, ప్రైవేట్ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టడానికే ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. కేవలం సిమ్ కార్డులు అమ్మేవి, సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంకులు, సిమెంట్ ఫ్యాక్టరీల్లో రోజువారీ కూలీ పనులను (పది, పదిహేను వేల జీతాలకు) ఉద్యోగాలుగా చూపుతూ యువతను మోసం చేస్తున్నారని, అలాగే ఎన్నో సంవత్సరాలుగా
అనేక పదవులు పొంది ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమమైన ఈ జాబ్ మేళా కోసం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ మొదలుకొని కింది స్థాయి గ్రామ కార్యదర్శి వరకు ప్రభుత్వ అధికారులను వాడుకోవడం దారుణం. ప్రభుత్వ జీతాలు తీసుకునే అధికారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎందుకు ఊడిగం చేయాలి? సింగరేణి సంస్థ (ఆఫీ ఫండ్స్) నిధులతో కార్యక్రమం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు.
గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు వేలాది మంది నిరుద్యోగులు వస్తే కేవలం 300 మందికే ఆఫర్ లెటర్లు ఇచ్చారు. అందులో 100 మంది కూడా నియామకం కాలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే, గత జాబ్ మేళాలో ఎంతమందికి, ఏయే కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చారో వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి. నిరుద్యోగులకు నెలకు రూ. 4000 భృతి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇంతవరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రేవంత్ రెడ్డి హామీ ఏమైంది? పకోడీలు వేసుకోవడం, బజ్జీలు అమ్ముకోవడం ఉద్యోగం కాదని గతంలో ఎద్దేవా చేసిన నాయకులు, ఇప్పుడు చదువుకున్న యువతను చిన్న చిన్న కూలీ పనులకు పంపడాన్ని ఏమనాలి? నీటిపారుదల శాఖలో 300 లష్కర్ పోస్టులను ఒక్కొక్కటి 3 లక్షల రూపాయల చొప్పున అమ్ముకున్నారు. స్థానికులకు అవకాశాలు ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారు. కోదాడ పట్టణాన్ని శుభ్రం చేయడానికి 70 మంది మున్సిపల్ కార్మికులను పనిలోకి తీసుకుని, వారి వద్ద తలా రెండు లక్షలు వసూలు చేశారు. ఇప్పుడు వారికి కనీసం జీతాలు ఇవ్వకుండా రోడ్డున పడేసి వారిని తీవ్ర నిరాశకు గురిచేశారు. కోదాడలో జఉఆ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పేరుతో నాణ్యత లేని పైపులు వేసి కోట్లు దండుకుంటున్నారు. కాల్వల్లో రైతులకు సాగునీరు లేదు, కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
సమస్యల పరిష్కారంపై సమీక్షలు లేవు.కాంగ్రెస్ నాయకులు తమ అవినీతిని, వైఫల్యాలను దాచుకోవడానికి ఆడుతున్నఈ జాబ్ మేళా నాటకాలను యువత, నిరుద్యోగులు గమనించాలని, వారి మాయమాటలకు మోస పోవద్దని మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్ , అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి 9వ వార్డు కౌన్సిలర్ చీమ నరేష్ ఉపేందర్ గౌడ్ , పైడిమర్రి సత్తిబాబు అనంతుల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని 33వ వార్డు విద్యానగర్ గణేష్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్లను సోమవారం రాత్రి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పన భద్రత కల్పించడం భాగంగానే స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు కోరిక మేరకు గణేష్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్స్ లను ప్రారంభించామని అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జయంతి రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రజలకు మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ , కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్,పార్టీ నాయకులు వీరన్న నాయక్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పడిదల రవి, నరేందర్ నాయుడు,రాచకొండ శ్రీనివాస్, వార్డు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బ్రిక్స్ కంపెనీ ప్రారంభించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం

**చిట్యాల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**



చిట్యాల మున్సిపాలిటీ 09వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేశ్ నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ బ్రిక్స్ కంపెనీని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి, యజమాని ఏర్పుల పరమేశ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, స్థానిక మున్సిపల్ చైర్మన్ పందిరి గీత?రమేష్, వైస్ చైర్మన్ గుండె బోయిన లక్ష్మి?సైదులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

***17న ఎస్టీ గ్రామ పంచాయతీల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం***

జనంసాక్షి,మిర్యాలగూడ:
తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు ఆత్మగౌరవం, స్వయం పాలన కల్పించిన ఘనత మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఈ నెల 17న నియోజకవర్గంలోని కొత్తగా ఏర్పడిన తండా గ్రామ పంచాయతీలు, అన్ని ఎస్టీ గ్రామ పంచాయతీల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశము లో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ హయాంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 58 నూతన గ్రామ పంచాయతీలు మంజూరు కాగా, వాటిలో 40 తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పంచాయతీ భవనాలు, రహదారులు, గురుకుల పాఠశాలల భవనాలు, సంత్ సేవాలాల్ భవనం తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హాతిరామ్ నాయక్, దిరావత్ పాచు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, కుర్రా సేవియా నాయక్ తదితర బీఆర్ఎస్ నాయకులు, గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



# సాయిధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

*-దేశంలో అన్ని పోరాటాలకు మార్గదర్శి తెలంగాణ రైతాంగ పోరాటం*

*-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్*



హుజూర్ నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల ఆనాటి త్యాగాలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరుల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో రైతు బిడ్డల ధైర్యం కమ్యూనిస్టు నాయకుల నాయకత్వం పోరాటం దేశానికి మంచి చరిత్రను ఇచ్చిందన్నారు. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా దేశంలో జరిగిన తొలి సాయుధ పోరాటంగా రైతాంగ పోరాటం నిలిచిందన్నారు. జమిందారీ విధానం, బానిసత్వం, వెట్టి చాకిరి లేకుండా చేసింది కమ్యూనిస్టుల పోరాటమే అన్నారు. రజాకార్ల దురాగతాలను అడ్డుకొని దున్నేవాడికే భూమిపై హక్కును కల్పించింది, అణగారిన వర్గాలకు హక్కులు కల్పించి సమానత్వం వైపు మార్గాలు వేసింది ఆనాటి సాయిధ పోరాటయోధుల త్యాగాలతో కూడిన జీవితమేనన్న విషయం మరవరాదన్నారు. సాయుధ పోరాటం ఇచ్చిన స్ఫూర్తితో దేశంలో అనేక ఉద్యమాలు రావడంతో నేడు ప్రజలు స్వేచ్ఛ సమానత్వాలను పొందుతున్నట్లు తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, పశ్య శ్రీనివాసరెడ్డి, కంబాల శ్రీనివాస్, నారాయణ, జడ శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, దొంత గాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, చేన్నగాని సైదులు, జక్కుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న, యల్లావుల ఉమా, సోమగాని కృష్ణ, చక్రాల స్టాలిన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడుగులు.. ఆదర్శ గ్రామమే లక్ష్యం

**గుర్రంపోడు: సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
సుల్తాన్‌పురం గ్రామ అభివృద్ధికి మరో అడుగు పడింది. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికపై మంగళవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి, 2027?28 సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు.గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, ఉపాధి, పచ్చదనం, సహజ వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తిస్తూ సామాజిక పటం, వనరుల పటం రూపొందించారు.కార్యక్రమంలో పీడీ శేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వనం తరుణ్ చక్రవర్తి, సర్పంచ్ వాడపల్లి శివ, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సుల్తాన్‌పురాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు.







## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

సూర్యాపేట (జనంసాక్షి):
పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ముప్పారపు మురళీ ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పారపు నాగేశ్వరరావు, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట అధ్యక్షులు ముప్పారపు నరేందర్, శ్రీవాసవి సేవా సమితి అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం అన్నారు.వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అలంకార్ థియేటర్ వద్ద ముప్పారపు మురళీ ఫౌండేషన్ సహకారంతో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట,శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసమే మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని కోరారు.రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల నీటి కాలుష్యం జరగకుండా, జలచరాలకు హాని కలగకుండా పర్యావరణాన్ని కాపాడవచ్చని అన్నారు.ఇంట్లో పూజించే వందలాది మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు,గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్,ఉప్పల శ్రవణ్ కుమార్,తోట శ్యామ్ ప్రసాద్,యాద కిరణ్, మొరిశెట్టి యోగి, దేవరశెట్టి నాగరాజు,గోపారపు రాజు,గెల్లి అంజన్ ప్రసాద్,సోమా ప్రవీణ్, చల్లా సత్యనారాయణ, పిట్టల వర్మ, వీరవెల్లి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 15(జనం సాక్షి)**
మండల పరిధిలోని ఎస్. లింగోటం గ్రామంలో గౌడ కులస్తులు కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లతో బోనాలను బొడ్రాయి చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయానికి చేరుకొని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. అంతేగాకుండా వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలు పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఎర్ర జంగయ్య గౌడ్, పెద్ద గౌడ్ పల్సం కాటమయ్య గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, నాయకులు రాచకొండ నరసింహ గౌడ్, పల్సం దశరథ గౌడ్, బోడిగే ఆనంద్ గౌడ్, గంగాపురం గంగాధర్ గౌడ్ గంగాపురం నరహరి గౌడ్, లోడే వెంకటరమణ గౌడ్, లగ్గని ఐలయ్య గౌడ్, పల్సం రమేష్ గౌడ్, బాలగోని వెంకటేష్ గౌడ్ లగ్గని ఐలయ్య గౌడ్, ఎర్ర విక్రమ్ గౌడ్, రాచకొండ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల మున్సిపల్ పరిధిలోని వీటీ కాలనీలో వినాయక చతుర్థి సందర్భంగా వీటీ యూత్ ఆధ్వర్యంలో 15వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**చింతలపాలెం(జనంసాక్షి)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చింతలపాలెం మండల కేంద్రంలో ఈనెల 16న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీపీఐ మండల సమితి తెలిపింది. ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా 16వ తేదీ ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్,సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకాను న్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర,పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ చింతలపాలెం మండల సమితి కోరింది.ఈ కార్యక్రమానికి సంబంధించి న పిలుపును సీపీఐ మండల కార్యదర్శి చింతిరాల రవి విడుదల చేశారు.





## గ్రామస్థుల నిరసన దీక్షకి స్పందించిన మండల రెవిన్యూ అధికారి

**నాంపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
నాంపల్లి మండలంలోని సుంకిశాల గ్రామంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న, పాత ఊరు ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని గ్రామస్తులు చేస్తున్న నిరసన దీక్షకు, నేడు స్థానిక ఎమ్మార్వో ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామ ప్రజలతో చర్చించి ఇండ్ల స్థలాలను పరిశీలించారు, ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, మీకు న్యాయం చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, తమకు శుక్రవారం వరకు సమయం ఇవ్వాలని, నాపై నమ్మకం ఉంచి దీక్ష విరమింపజేయాలని కోరారు, ఎమ్మార్వో హామీతో దీక్ష ను విరమింపజేసిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాషిపాక రాములు, వార్డు సభ్యులు కలకొండ లక్ష్మయ్య, బుడిగపాక ధనమ్మ , వాడపల్లి లావణ్య, నేరేడుగోమ్ము సత్యనారాయణ, కాటిక ఇదెమ్మ, ఎడమ మల్లేష్, ఆంజనేయులు, దేవేందర్, హరీష్, కిరణ్, రమేష్, ఎర్రయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

**నాంపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
నైజాం నవాబ్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికటి సత్యం అన్నారు. నాంపల్లి మండలం రేవెల్లి గ్రామంలో ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో ఎమ్మెల్సీ హాజరై మాట్లాడారు రేవెల్లి గ్రామంలో కార్యకర్తలు ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు అమరవీరుడు బట్టు సత్తయ్య స్థూపానికి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎర్రజెండా అరుణ పథకాన్ని ఎమ్మెల్సీ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రజలను చైతన్య పరిచి భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, అలుపెరుగని పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే ప్రజల్లో నాటి నిజాం వ్యతిరేకంగా పోరాడేందుకు చైతన్యం పెరిగింది అన్నారు . ఆ త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, అదే పోరాట పటిమ తోటి నేటి ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు మరింత ఉదృతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై తుమ్మలపల్లి,రేవెల్లి గ్రామంలో మహిళలు యువత సిపిఐ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుడిగపాక జగన్, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజానాట్యమండలి వర్కింగ్ ప్రెసిడెంట్ కలకొండ సంజీవ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, రేవెల్లి సర్పంచ్ బట్టు శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ వంగూరి సాయిలు, వద్దేపల్లి ఉపసర్పంచ్ బుసిపాక యాదయ్య,



సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, పల్లె సైదులు, దండిగా వెంకటయ్య, నేరెళ్ల సైదులు, గిరి స్వామి, ముగుదాల సైదమ్మ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చెన్నోజు వెంకటాచారి రేవెల్లి గ్రామ శాఖ కార్యదర్శి కొండ్రెడ్డి యాదయ్య,సిపిఐ పార్టీ శ్రేణులుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేత

### అభినందించిన హెడ్మాస్టర్ రమాదేవి

**నాంపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
నల్గొండ జిల్లా స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఇటీవల ముష్టిపల్లి హై స్కూల్ నుండి 5 విద్యార్థులు డివిజన్ స్థాయి పోటీలకు ఎన్నిక కావడంతో పాఠశాలలో పనిచేసే స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులు విష్ణు నారాయణ టి షర్ట్స్ ను అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. దీంతో మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు అందించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి సదరు ఉపాధ్యాయుని అభినందించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రతిభ డివిజన్ స్థాయిలో కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావాలని విద్యార్థులను ఆకాంక్షించారు.



### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

## 26 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**మర్రిగూడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
మర్రిగూడ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను 26 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ.9,54,500 విలువైన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, సర్పంచులు ఐతగోని రేణుక వెంకన్న, లపంగి నరసింహ, సిరసనవాడ భిక్షమయ్య, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కోడల అల్వాల్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.